రైతులకు పండుగే



(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

- రేపు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల
- జిల్లాలో 1.36లక్షల మందికి విడుదల కానున్న నిధులు
- తొలివిడతలో రాష్ట్రం రూ.5వేలు, కేంద్రం రూ.2వేలు
- వేడుకగా కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశాలు
- ఖరీఫ్ సేద్యానికి తొలివిడత ఆర్థిక చేయూత

రైతులకు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద తొలి విడత ఆర్థిక సహాయాన్ని శనివారం జమ చేయనున్నారు. డీబీటీ విధానం ద్వారా అన్నదాతలకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే తొలి విడత ఆర్థిక సహాయం జమ కానుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5వేలు, పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం అందించే రూ.2వేలు వెరసి మొత్తం రూ.7వేలను శనివారం జరిగే ప్రత్యేక కార్యక్రమాల ద్వారా రైతులకు అందించనున్నారు. గతేడాది సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా రైతులకు ఈ డబ్బులు వేస్తుండడం విశేషం.

సభలకు అధికారుల ఏర్పాట్లు

జిల్లాలో ఆగస్టు 2న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో వ్యవసాయశాఖ అధికారులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం నిధుల విడుదల కార్యక్రమాలను ఆర్భాటంగా చేయాలని సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా ఈ పథకం కింద 1.36లక్షల మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందనుంది. జిల్లాలో మొత్తం 3.67లక్షల మంది అన్నదాతలు ఉన్నారు. వారిలో 1.36లక్షల మంది అన్నదాత సుఖీభవకు అర్హత సాధించగా ఇప్పటివరకు 1,33,512మంది రైతులు ఈకేవైసీ పూర్తి చేసుకోగా మరో 292 మందికి పూర్తి కావాల్సి ఉంది. జిల్లావ్యాప్తంగా 2706మంది రైతులు బ్యాంకు ఖాతాలకు లింకేజ్ చేయించుకోవాల్సి ఉంది. వెరసి మొత్తం 1,36,510 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు అందనున్నాయి. ఏడాదికి రూ.20వేలను అర్హత కలిగిన ప్రతి రైతులకు అందించే విధంగా ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనిఅమలులో భాగంగా తొలివిడతలో రూ.7వేలను శనివారం ప్రజాప్రతినిధుల సమక్షంలో సభలు, సమావేశాలు పెట్టి రైతులకు విడుదల చేయనున్నారు. ఇందుకోసం జిల్లా యంత్రాంగం కూడా ఎక్కడికక్కడే ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమైంది. రైతులకు విడుదల చేసే నిధులకు సంబంధించి బ్యాంకు ఖాతాల్లో జమ అయిన వెంటనే అన్నదాతల ఫోన్లకు ఆర్టీజీఎస్ ద్వారా సంక్షిప్త సందేశం అందనుంది. జిల్లాలో ఉన్న కౌలు రైతులకు ఈ పథకం వర్తింప చేయాలంటే ఈ క్రాప్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలనే నిబంధన ప్రభుత్వం సూచించింది. జిల్లాలో ఎవరైనా అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులుగా పరిగణిస్తే వారు ఏ కారణంవల్ల అనర్హులయ్యారో తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని అధికారులు పేర్కొంటున్నారు.



కలెక్టర్‌తో సీఎం వీడియో కాన్ఫరెన్సు

ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. అన్నదాత సుఖీభవన, పీఎం కిసాన్ నిధులు రూ.7వేలు జమకు సంబంధించి ఆగస్టు 2న నియోజకవర్గాల్లో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో అన్నదాతలతో కలిపి సభలు, సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని వేడుకగా చేపట్టాలని సూచించారు. ఈకేవైసీ, బ్యాంకు లింకేజీలతోపాటు ఇతర సాంకేతిక కారణాలవల్ల అనర్హులుగా ఉన్న లబ్ధిదారులు వాటిని సవరించుకుని ఈ పథకం ద్వారా నిధులు పొందేందుకు అర్హత సాధించుకోవాల్సిందిగా సూచించారు. కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి సంబంధించిన నిధులు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతుల ఖాతాలకు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆ రోజు సభలు నిర్వహించే తీరుపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పథకంలో రైతులు వారి స్టేటస్‌ను అన్నదాత సుఖీభవ పోర్టల్, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని, టోల్ ఫ్రీ నెంబరు 155251 ద్వారా సమాచారం తెలుసుకోవచ్చునని రైతులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, వ్యవసాయాధికారి వి.బోసుబాబు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి మెలిసి..



రామచంద్రపురం మండలంలో విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేస్తున్న మంత్రి సుభాష్

ద్రాక్షారామ, జూలై 31: కార్మికశాఖ మంత్రి సుభాష్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వీకరించారు. రామచంద్రపురం మండలం మాలపాడులో గురువారం 'సుపరిపాలన లో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా గ్రామంలో పర్యటించిన ఆయన స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని భుజించారు.

బంగారు కుటుంబాల అవసరాలు గుర్తించండి: కలెక్టర్

అమలాపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి):జిల్లావ్యాప్తంగా పీ4 పథకం అమలు లక్ష్యాల్లోభాగంగా బంగారు కుటుంబాల్లో అవసరాలను దాతలు గుర్తించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ మాట్లాడారు. పీ4 సర్వేద్వారా బంగారు కుటుంబాల దత్తత, పాజిటివ్, పబ్లిక్ సంతృప్తి స్థాయిల్లో పురోగతి,తాగునీటి చెరువుల ఆధునికీకరణ వంటి పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లావ్యాప్తంగా 65వేల బంగారుకుటుంబాలు ఉండగా ఇప్పటివరకు 27వేల బంగారు కుటుంబాలను దత్తత ఇచ్చామన్నారు. పీ4 పథకం లక్ష్యాలను అమలు చేయడం ద్వారా జిల్లాను ముందంజలో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళలకు బహిరంగ ప్రదేశాల్లో రక్షణఅంశాలపై పోలీసుశాఖ సమన్వయంతో వారిని చైతన్యం చేయాలని సూచించారు. డ్రగ్స్, ఇతర అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జేసీ టి.నిషాంతి, డ్వామా పీడీ మధుసూదన్, సీపీవో మురళీకృష్ణ, డీపీవో శాంతలక్ష్మి, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఆటిజం సెంటర్లకు రూపకల్పన



అల్లవరం భవిత కేంద్రంలో ఆటిజం బాధిత విద్యార్థికి శిక్షణ ఇస్తున్న ఐఈఆర్టీ

- ప్రతి మున్సిపాల్టీలో ఒక సెంటర్ ఏర్పాటు చేసేలా కేంద్రం చర్యలు
- జిల్లాలో నాలుగుచోట్ల ఏర్పాటుకు విద్యాశాఖ సన్నాహాలు

అమలాపురం టౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆటిజం.. కొవిడ్ తర్వాత ఈ లక్షణాల బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని భావిస్తున్నారు. ఇటువంటి చిన్నారుల్లో మార్పు తీసుకువచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. దీనిలోభాగంగా దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో ఆటిజం సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రతి పురపాలక సంఘంలోను ఒక ఆటిజం సెంటర్‌ను ఏర్పాటుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్టు జిల్లా ఇంక్యూజీవ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు.

ఆటిజం గుర్తించేది ఎలా..

పిల్లలు ఎవరితోను కవలకుండా ఒంటరిగా ఉండడం, వారిలో వారే నవ్వుకుంటూ ఉండడం, చేసిన పని మళ్లీ మళ్లీ చేస్తుండడం, దేని మీదా దృష్టిలేకపోవడం, ఒకే పనిని తరచూ చేస్తుండడం వంటివి ఆటిజంలక్షణాలు. దీని బారిన పడినవారు భవిత కేంద్రాల్లో శిక్షణ పొందుతున్నారు. వీరిని పూర్వపు స్థితికి తీసుకువచ్చి అందరిలో కలిసేలా చేసేందుకు పట్టణానికి ఒక ఆటిజం సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.

జిల్లాలో ఎక్కడెక్కడంటే..

కేంద్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి పట్టణంలోను ఒక ఆటిజం సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీనిలోభాగంగా జిల్లాలోని అమలాపురం, మండపేట, రామచంద్రపురం, ముమ్మిడివరం నగర పంచాయతీల్లో ఆటిజం సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమలాపురం మార్కెట్ సెంటర్‌లోని శ్రీపుచ్చలపల్లి సుందరయ్య మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఆటిజం సెంటర్ ఏర్పాటుకు తరగతి గదులను ఐఈ కోఆర్డినేటర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులు ఇప్పటికే పరిశీలన చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరలో ఆటిజం సెంటర్ల కోసం ప్రత్యేక భవనాలు నిర్మించడంతోపాటు సిబ్బంది నియామకం జరిగే అవకాశం ఉందన్నారు. ఆటిజం చిన్నారులను ఆయా కేంద్రాలకు తీసుకువచ్చేందుకు వీలుగా ప్రధాన బస్టాండ్‌లకు సమీపంలోనే సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలోని నాలుగు కేంద్రాల్లోను తొలుత పాఠశాలల్లో ఆటిజం సెంటర్‌లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు రూపొందించి కేంద్ర కార్యాలయానికి పంపించనున్నట్టు వెల్లడించారు.

విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో 8నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి కెరీర్ గైడెన్స్ కోసం విస్తృత అవగాహన ప్రచార కార్యక్రమాల కోసం సన్నాహాలు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా విద్యాశాఖ, మామిడికుదురు మండల పూర్వపు విద్యార్థులైన నవీన్, సూర్యప్రసాద్, రవీంద్రనాథ్, నిరంజన్‌లు కెరీర్ గైడెన్స్‌పై రూపొందించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు కెరీర్‌గైడెన్స్‌కోసం విద్యార్థుల ఆసక్తి మేరకు ఏ రంగాల్లో స్థిరపడలానుకున్నారో ఆదిశగా వారికి అవకాశాలు కల్పిస్తామని, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి రాయితీలు ఇస్తామని తెలిపారు. డీఈవో సలీంబాషా, పూర్వపు విద్యార్థి నవీన్, ప్రధానోపాధ్యాయురాలు నిరంజన్, విశ్రాంత హెచ్ఎం రవీంద్రనాథ్, ఎస్టీవో సూర్యప్రసాద్, యోగా నిపుణుడు అమర్ పాల్గొన్నారు.

బోధనేతర పనులనుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

- ఆర్థిక బకాయిల విడుదల కోసం 2న ధర్నా
- ఫ్యాప్టో జిల్లాశాఖ సమావేశంలో నిర్ణయం

అమలాపురంటౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బోధనేతర పనులనుంచి మినహాయించాలని ఫ్యాప్టో జిల్లాశాఖ సమావేశం డిమాండ్ చేసింది. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని,బోధనా సమయాన్ని హరించే యాప్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ జిల్లాశాఖ కార్యాలయం వద్ద గురువారం రాత్రి ఫ్యాప్టో జిల్లాశాఖ కార్యావర్గ సమావేశం నిర్వహించారు.ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ఎంటీవీఎస్ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర సంఘ పిలుపు మేరకు విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల విడుదల కోసం ఆగస్టు 2న కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించడంతోపాటు బకాయిలను చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఇప్పటికే పలు రూపాల్లో ఉద్యమాలు నిర్వహించినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపు మేరకు ధర్నా చేపట్టామన్నారు. ప్రధానంగా పీ4 కార్యక్రమాన్ని ఉపాధ్యాయులకు నిర్బంధం చేయరాదన్నారు.నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని, హైస్కూల్ ప్లస్‌లో ఉపాధ్యాయులను నియమించి యధాతథంగా కొనసాగించాలన్నారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణం చేపట్టాలన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఎంఈవో-1 పోస్టులను ఉమ్మడి సీనియారిటీ ద్వారా మాత్రమే భర్తీచేయాలన్నారు.సమావేశంలో పెంకే వెంకటేశ్వరరావు(యూటీఎఫ్), నరిదే సత్యపల్లంరాజు (ఎస్టీయూ), గిడ్డి వీవీ సత్యనారాయణ (ఏపీటీఎఫ్-1938), సిరాజ్(ఏపీటీఎస్-257), షబ్బీర్‌హుస్సేన్(ఏపీపీటీఏ),జీవీ రమణ, దుర్గాప్రసాద్, జి.రవి, జి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంకా సాగుతున్న ఖరీఫ్ నాట్లు



ముమ్మిడివరంలో నాట్లు వేస్తున్న వ్యవసాయ కూలీలు

ముమ్మిడివరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆగస్టు నెల వచ్చినా ఇంకా ఖరీఫ్ వరినాట్లు సాగుతూనే ఉన్నాయి. సాధారణంగా జూన్‌నెలాఖరునుంచి జూలై మొదటి వారంలోపు వరినాట్లు పూర్తి కావాల్సి ఉంది. అటువంటిది ఇంకా రైతులు నాట్లు వేస్తూనే ఉన్నారు. పంట కాల్వలకు సాగునీటిని జూన్ నెల 1న విడుదల చేసినా శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందకపోవడం సహా పలు కారణాలవల్ల జూన్ నెలాఖరు, జూలై మొదటివారంలో రైతులు నారుమడులు వేశారు. దీంతో నాట్లు వేయడంలో జాప్యం జరిగింది. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 1,63,508 ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేపట్టారు. ఇప్పటివరకు లక్షా16వేల ఎకరాల్లో వరినాట్లు పూర్తి అయినట్టు వ్యవసాయశాఖ అంచనా. ఎంటీయూ 7029, ఎండీ 1064, పీఎల్‌పీ 1100, ఎంటీయూ 1224 వంటి వరిరకాలను రైతులు సాగు చేపట్టారు. కూలీల కొరత రైతులను వెంటాడుతోంది. రోజుకు మహిళాకూలీ రూ.400, మగ కూలీ రూ.800 వరకు డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్టు పద్ధతిలో నాట్లు వేస్తే బెంగాలీ కూలీలు ఎకరానికి రూ.4వేలు, ఏలూరు కూలీలైతే రూ.4,500, లోకల్ కూలీలైతే 5వేలు తీసుకుంటున్నారు. దీంతో వరినాట్లు రైతులకు భారంగా మారాయి. ఖరీఫ్ నాట్లు ఇంకా 10 రోజులు నుంచి 15 రోజులకు పూర్తయ్యే అవకాశం ఉంది. దీంతో ఖరీఫ్ వరి పంట డిసెంబరు నాటికి గానీ రైతులకు చేతికి రాదు. దీనివల్ల రబీ నాట్లు ఆలస్యమవుతాయి. దీంతో మూడో పంట అపరాల సాగుకు వీలుపడదు.

పాడి పరిశ్రమ అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

అమలాపురం,జూలై 31(ఆంధ్రజ్యోతి): పాడి పరిశ్రమ అభివృద్ధికి జిల్లావ్యాప్తంగా సొసైటీల సహకారంతో పశుదాణా యూనిట్లు నెలకొల్పేందుకు మండలాలవారీగా సంఘాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. పశుసంవర్ధకశాఖ, ఉద్యానశాఖ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమల ఏర్పాటు, పాడిపరిశ్రమల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. పీఎం ఉపాధి కల్పన, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్‌ప్రైజెస్, చిన్నతరహా పరిశ్రమల ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను రాయితీలతో ప్రోత్సహించి కొబ్బరిపరిశ్రమల కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం లీడ్ బ్యాంకు అధికారులు రాయితీలతో వారిని ప్రోత్సహించాలని సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా సమృద్ధిగా పోషక విలువలు కలిగిన దాణా తయారీలో యూనిట్లు నెలకొల్పి సబ్సిడీపై రైతులకు దాణా సరఫరా చేయాలని ఆదేశించారు. ఇందుకోసం మండలస్థాయిలో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి సహకార సంఘాల ద్వారా యూనిట్లు నెలకొల్పాని పశుసంవర్ధకశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జేసీ నిషాంతి, ఉద్యాన అధికారి రమణ, జిల్లా పరిశ్రమలశాఖ సంయుక్త సంచాలకుడు వెంకట్రావు, సహాయ సంచాలకుడు ఉమామహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. సాఫీగా..



బస్సుల్లో సదుపాయాలు పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)





- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఉమ్మడి జిల్లాలో ముమ్మర ఏర్పాట్లు
- రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సుల్లో తిరగడానికి ప్రభుత్వం పచ్చజెండా
- జీరో ఫేర్ టికెట్‌ను గురువారం ప్రయోగాత్మకంగా విడుదల చేసిన ఆర్టీసీ
- టికెట్ జారీపై ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కండక్టర్లు, డ్రైవర్లకు శిక్షణ ప్రారంభం
- 11 డిపోల పరిధిలో టిమ్ యంత్రాల్లోను సాఫ్ట్‌వేర్ మార్పు పూర్తి
- పథకం అమల్లోకి వస్తే ఉమ్మడి జిల్లాలో 38 లక్షల మంది మహిళలకు ప్రయోజనం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి ఉమ్మడి జిల్లాలో శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన అయిదు రకాల బస్సుల్లో మహిళలు ఫ్రీగా ప్రయాణించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఫ్రీ ప్రయాణానికి జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌ను గురువారం ప్రభుత్వం విడుదల చేసింది. ఉచిత ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత టికెట్లు ఏవిధంగా జారీ చేయాలనేదానిపై ఉమ్మడి జిల్లాలోని 11 డిపోల్లో కండక్టర్లు, డ్రైవర్లకు ఆర్టీసీ అధికారులు గురువారం నుంచి శిక్షణ కూడా ప్రారంభించారు.

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

వైసీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో అడ్డగోలుగా ఆర్టీసీ చార్జీలను పెంచేసి పేదల నడ్డి విరగ్గొట్టింది. కొద్దిపాటి దూరానికే షాక్‌కొట్టే చార్జీలు వసూలు చేసింది. అటు బయట పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. దీంతో ఇంటిని నడిపే ఇల్లాలి సంక్షేమం కోసం ఎన్నికలకు ముందు టీడీపీ ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రకటించింది. కూటమిని గెలిపిస్తే జిల్లాలో ఎక్కడ్నించి ఎక్కడికైనా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా పథకం అమలుచేస్తామని హామీనిచ్చింది. ఈనేపథ్యంలో ఈ పథకాన్ని ఈనెల 15 నుంచి అమలు చేయనున్నట్టు ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అయితే ఫ్రీబస్సు ప్రయాణం విభజిత జిల్లాకే పరిమితమా.. లేదా ఉమ్మడి జిల్లా వరకు అనుమతిస్తారా? అనే చర్చ జరుగుతున్న తరుణంలో ఏకంగా ప్రభుత్వం మహిళలకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఉమ్మడి జిల్లా స్థానంలో ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా మహిళలకు బస్సు ప్రయాణం చేయవచ్చని ప్రకటించింది. పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టీసీ ఎండీ ద్వారకాతిరుమలరావు బుధవారం అధికారికంగా ధ్రువీకరించారు. ఈనేపథ్యంలో మరో రెండు వారాల్లో అమలుకానున్న ఈ పథకానికి గురువారం నుంచి ఉమ్మడి జిల్లాలోని 11ఆర్టీసీ డిపోల్లో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ప్రధానంగా ఫ్రీబస్‌కు సంబంధించి జీరో ఫేర్ టికెట్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే ఫ్రీ బస్సు ఎక్కిన మహిళలకు ప్రభుత్వం టికెట్ ఇస్తుంది. కానీ డబ్బులు చెల్లించక్కర్లేదు. టికెట్‌లో మాత్రం ప్రయాణిస్తున్న దూరానికి చార్జీ ఎంత అని కనిపిస్తుంది. అందులోనే ఆ మొత్తం రాష్ట్రప్రభుత్వ రాయితీగా చూపించి, చెల్లించాల్సిన చార్జీ సున్నాగా టికెట్‌లో ఉంటుంది. తద్వారా అసలు ఈ పథకం కింద ఎంతమంది మహిళలు ప్రయాణిస్తున్నారు? అనేది తెలుసుకోవడానికి వీలుగా ఈ టికెట్‌ను ఆర్టీసీ జారీచేయనుంది. దీనికి సంబంధించి గురువారం నమూనా టికెట్‌ను ఆర్టీసీ తొలిసారిగా విడుదల చేసింది. అయితే పథకం అమలయ్యాక జీరో ఫేర్ టికెట్ ఏవిధంగా కొట్టాలి? అనే దానిపై గురువారం నుంచి ఉమ్మడి జిల్లాలోని 11 డిపోల్లోని కండక్టర్లు, డ్రైవర్లకు ఆర్టీసీ అధికారులు శిక్షణ ప్రారంభించారు. అలాగే ఆయా డిపోల్లోని టికెట్ జారీ యంత్రాల(టిమ్) సాఫ్ట్‌వేర్‌ను సైతం మార్చే ప్రక్రియ పూర్తయింది. అలాగే పథకం అమలైన తర్వాత బస్సుల్లో మహిళా ప్రయాణికుల రద్దీ భారీగా పెరగనుంది. ఈ క్రమంలో మహిళా ప్రయాణికుల పట్ల ఏవిధంగా ప్రవర్తించాలి, ఘర్షణ పడకుండా ఏ విధంగా సంయమనం పాటించాలనే అంశాలపై అన్ని డిపోల్లోని 2,100 మంది సిబ్బందికి శిక్షణ ప్రారంభించారు.

అన్నీ ముస్తాబు..

ఉమ్మడి జిల్లాలో 11 ఆర్టీసీ డిపోల పరిధిలో మొత్తం 876 బస్సులున్నాయి. ఇందులో 532 పల్లెవెలుగు, ఆల్ట్రాపల్లెవెలుగు బస్సులు ఉన్నాయి. జిల్లాల వారీగా చూస్తే కాకినాడ జిల్లాలో 291 బస్సులుండగా, అందులో పల్లె వెలుగు, ఆల్ట్రాపల్లె వెలుగు 191, కోనసీమలో 300 బస్సులకు 176 పల్లెవెలుగు, తూర్పుగోదావరిలో 285బస్సులకు పల్లె వెలుగు, ఆల్ట్రాపల్లె వెలుగు ఉన్నాయి. అటు ఎక్స్‌ప్రెస్ బస్సులు వంద వరకు ఉన్నాయి. వీటన్నింటిలోనూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకానుంది. అయితే పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు ఉమ్మడి జిల్లా పరిధిలో తిరుగుతుండగా, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో తిరుగుతున్నాయి. వీటిలో మహిళలు ఉచితంగా ఎక్కడికైనా ప్రయాణించొచ్చు. పథకం అమలయ్యాక బస్సుల్లో రద్దీ పెరిగి లోడ్ ఎక్కువవుతుందని గుర్తించిన అధికారులు ఆయా బస్సుల్లో మార్పులు చేశారు. ఇప్పటికే డిపోల్లో ఈ ప్రక్రియ చివరకు వచ్చింది. కాగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం 38 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూర్చనుంది. అయితే పథకం అమలయ్యాక డిమాండ్ మేరకు ఎక్స్‌ప్రెస్, మెట్రో బస్సుల సంఖ్యను పెంచే అవకాశం ఉంది.



ఆమె కుంచె పట్టిందంటే చాలు... ఏ చిత్రాన్ని అయినా క్షణాల్లో ఆవిష్కరిస్తుంది. పెన్సిల్ స్కెచ్, రంగులు, రంగోలి, బ్లడ్ ఆర్ట్, పోర్ట్రయిట్ స్కెచ్... ఏదైతేనేమి ఆమె చేతిలో పడితే చాలు చూడచక్కని చిత్రం రూపుదిద్దుకుంటుంది. చిత్రలేఖనంలో నైపుణ్యం సంపాదించుకుని ఎంతో సృజనాత్మకంగా బొమ్మలు వేస్తూ అందరి అభినందనలు అందుకుంటోంది. సహజత్వం ఉట్టిపడేలా కళాత్మకంగా వేస్తున్న చిత్రాలు వహ్వా అనిపిస్తున్నాయి. ఈ బహు రూప చిత్రాల రూప శిల్పి కామిరెడ్డి రూప.





అపురూప చిత్రాలు

చిత్ర కళలో రాణిస్తున్న కామిరెడ్డి రూప



కుంచెకు రంగులద్దుతున్న రూప

కడియం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా కడియం మండలం దుళ్ల గ్రామానికి చెందిన కామిరెడ్డి రూప అత్తారిల్లు అయిన బుర్రిలంకలో స్థిరపడింది. గృహిణి అయినప్పటికీ చిత్రకళపై ఉన్న మక్కువతో బీఎస్సీ (ఫ్యాషన్ టెక్నాలజీ) చదివింది. అక్కడ చిత్ర కళలో మెళకువలు నేర్చుకుని దానికి తన ప్రతిభను జోడించి చిత్రవిచిత్రంగా బొమ్మలు వేస్తూ ఆకట్టుకుంటోంది. రంగురంగుల ముగ్గులతో అద్భుత కళాఖండాలు ఆవిష్కరిస్తూ రంగోలి కళకు ప్రాభవాన్ని తీసుకొస్తోంది. రంగులతో వినాయకుడు, వేంకటేశ్వరస్వామి, పార్వతీ పరమేశ్వరులు, శ్రీకృష్ణుడు, దుర్గాదేవి వంటి దేవుని చిత్రాలతో పాటు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఛత్రపతి శివాజీ, గాంధీజీ వంటి మహనీయుల బొమ్మలు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వంటి రాజకీయ నాయకుల చిత్రాలను తీర్చిదిద్దుతున్నారు. పక్షులు, జంతువులు, సెలయేర్లు, ప్రకృతి బొమ్మలతో పాటు ఊహాత్మక చిత్రాలనూ గీస్తోంది. ఈమె చిత్రాల్లో జీవకళ ఉట్టిపడుతుంది. పెన్సిల్ ఆర్ట్, గ్లాస్ పెయింటింగ్, నఖచిత్రాలను ఔరా అనిపించే రీతిలో వేస్తోంది. శారీ పెయింటింగ్ కూడా చేస్తోంది. అందమైన చిత్రాలు, కళాఖండాలతో అబ్బురపరుస్తోంది రూప.







తాను గీసిన చిత్రాలతో రూప



అమరావతి వీధి చిత్రకళా ప్రదర్శనలో రూపను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

అవార్డులు... ప్రశంసలు



'సెల్యూట్ టు ఇండియన్ సోల్జర్స్-సిందూర్' పేరిట నిర్వహించిన నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌లో బెస్ట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు అందుకుంది. కడియపులంకలో ముసలమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన కాంపిటీషన్‌లో మంత్రి కందుల దుర్గేశ్ నుంచి ప్రశంసలు అందుకుంది. రాజమహేంద్రవరంలో జరిగిన అమరావతి వీధి-చిత్రకళా ప్రదర్శనలో రూప చిత్రీకరించిన ఛత్రపతి శివాజీ చిత్రాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చూసి అభినందించారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రంగవల్లులతో తీర్చిదిద్దిన 8 అడుగుల వేంకటేశ్వరస్వామి చిత్రాన్ని చూసి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఇతర ప్రముఖులు రూపను ప్రశంసలతో ముంచెత్తారు.

మంచి చిత్రకారిణిగా గుర్తింపు పొందాలనేది నా లక్ష్యం: రూప



చిత్రకారులకి ముందుగా పేషెన్సీ (ఓపిక), ఫ్యాషన్ ఉండాలి. చిన్నతనంలో సుద్దముక్కతో బొమ్మలు వేసేదాన్ని. అలా పెయింటింగ్‌పై ఆసక్తి కలిగింది. హైస్కూల్ స్థాయిలో పలు చిత్రాలకు బహుమతులు పొందాను. రాజమహేంద్రవరం మహిళా కళాశాలలో బీఎస్సీ ఫ్యాషన్ టెక్నాలజీ చదివాను. ప్రస్తుతం కాట్రేనికోనకు చెందిన క్రియేటివ్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు అంజి అకొండి వద్ద ఫైన్ ఆర్ట్స్‌లో డిప్లొమా చేస్తున్నాను. ఒక చిత్రం వేసేందుకు 2 నుంచి 4 గంటలు పడుతుంది. ఇలా అనేక చిత్రాలు వేశాను. చిత్రకారిణిగా మంచి గుర్తింపు పొందాలనేది నా లక్ష్యం.



అమ్మ అనే పదంలో అప్యాయత అనురాగం, మురిపెం అనే సుగుణాలు మిళితమై ఉన్నాయి. పుట్టిన బిడ్డకు తొలి ఆహారం, తొలి టీకా తల్లిపాలు. తల్లిపాలే పిల్లలకు అమృతం. బిడ్డ, శారీరక ఎదుగుదలకు ఇవి ఎంతగానో దోహదపడతాయి. నవజాతి శిశువుకు బలం చేకూర్చే ఆహారం తల్లిపాలే అని వైద్యులు చెప్తున్నారు. నూరు శాతం పోషక విలువలున్న తల్లిపాలు శిశువు ఆరోగ్యంగా ఎదగడంలో, ఆయుష్షు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

అమ్మపాలే అమృతం

- బిడ్డకు పాలిస్తే తల్లికి ఆరోగ్యం
- చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి మెరుగు
- నేటి నుంచి 7వ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాల సందర్భంగా కథనం

(ఆంధ్రజ్యోతి-అంబాజీపేట/సామర్లకోట)

తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారాన్ని అందిస్తాయి. నాణ్యమైన ప్రోటీన్లు అంది మెదడు వికసిస్తుంది. ఈ పాలలో బిడ్డలకు అవసరమయ్యే విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. లాక్టోజ్ వల్ల కాల్షియం నిల్వలు పెరుగుతాయి. బిడ్డను రక్తహీనత నుంచి కాపాడతాయి. తొలి నెలలో శిశువులను వివిధ రకాల అంటువ్యాధుల బారి నుంచి కాపాడుతాయి. మనోవికాసానికి తోడ్పడతాయి. మృదువైన మల విసర్జనకు, మలబద్ధకం సమస్య నివారణకు దోహదపడతాయి. జీర్ణ మండలాన్ని వృద్ధి చేస్తాయి. తల్లి పాల ద్వారా బిడ్డలను డయేరియా, న్యుమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడొచ్చు. క్యాన్సర్, చెవి సంబంధిత వ్యాధులు, గుండె జబ్బుల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. ఎలర్జీ, ఆస్తమా, డయాబెటిస్ వంటి వ్యాధులు రావు. బాల్యంలో, యవ్వనంలో ఊబకాయం వచ్చే ప్రమాదం తక్కువ.

తల్లి పాలు పుష్కలంగా రావాలంటే...

గర్భిణిగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, వెల్లుల్లిపాయ, తాజా కూరగాయలు, పండ్లు తగిన మోతాదులో తీసుకోవాలి. ఆహారంలో తీపి పదార్థాలు అంటే సహజంగా దొరికే పండ్లను శుభ్రంగా కడిగిన తర్వాత తినాలి.

తల్లులు పాలిచ్చే సమయంలో కెఫిన్ పుష్కలంగా ఉండే కాఫీ, శీతల పానీయాలు తీసుకోవడం మంచిది కాదు. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తీసుకోవాలి. ద్రవాహారాన్ని పుష్కలంగా తీసుకోవాలి. బీన్స్, వేరుశెనగ, అలసందలు, తృణధాన్యాలు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. ఐరన్ ఉక్కువగా ఉండే ఆహారాన్ని విటమిన్-సీతో ఇచ్చే పండ్లతో కలిపి తీసుకోవడం మంచిది. గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, బఠానీలు, నట్స్ వంటివి తీసుకోవాలి.

తల్లికి బోలెడు లాభాలు...

శిశువుకు ముర్రుపాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము, గర్భసంచి, అండాశయం మొదలగు క్యాన్సర్లు రావని వైద్య నిపుణులు చెప్తున్నారు. ప్రసవ సమయంలో స్థిరత్వం కోల్పోయిన గర్భసంచి పూర్వస్థితికి రావడం వల్ల అధిక రక్తస్రావం తగ్గుతుంది. హార్మోన్ల ప్రభావం వల్ల ఆరు నెలల వరకు అండం విడుదల కానందువల్ల గర్భధారణ జరగదు. పిల్లలకు పాలిచ్చే తల్లులు సౌందర్యవంతంగా కనిపించడంతో పాటు మానసిక రుగ్మతలు దరిచేరవు.

శిశువుకు ఎంతో మేలు...

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలను ఆరు నెలల వరకు కచ్చితంగా ఇవ్వాలి. తల్లి నుంచి మొట్టమొదట వచ్చే పాలను పిల్లలకు ఇవ్వకూడదని అపోహ ఉంది. కానీ అది సరైనది కాదు. మొదట మూడు రోజులు పాటు వచ్చే పాలలో (ముర్రుపాలు) కొలస్ట్రం ఉంటుంది. ఇది బిడ్డ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. కొలస్ట్రంలో ప్రోటీన్ పాళ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బిడ్డకు రోగనిరోధక శక్తి ఇస్తాయి. తల్లి నుంచి పాల ద్వారా బిడ్డకు ఇమ్యూనోగ్లోబ్యులిన్స్ చేరతాయి. దీనిని పాజిటివ్ ఇమ్యూనిటీ అంటాం. దీంతో బిడ్డకు అంటువ్యాధులు రావు.

తల్లిపాల దినోత్సవం ఇలా మొదలైంది...

ఇటలీ దేశంలోని ఫ్లోరెన్స్ నగరంలో ఇన్నోసెంటి సెంటర్‌లో 1990 జూలై 30 నుంచి ఆగస్టు ఒకటో తేదీ వరకు అంతర్జాతీయ సమావేశం జరిగింది. తల్లిపాల విశిష్టతను గుర్తించిన ఆ సమావేశం ఏటా ఆగస్టు 1 నుంచి వారం పాటు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. తల్లిపాలపై తల్లుల్లో ఉన్న అపోహలను తొలగించి, తల్లిపాల గొప్పతనం చాటి చెప్పడమే వారోత్సవాల ప్రధాన ఉద్దేశం.

అనేక పోషక విలువలు

శిశువు పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వాలి. ఇవి శిశువు రోగనిరోధక శక్తికి ఎంతగానో తోడ్పడతాయి. తాగే వరకు బిడ్డకు పాలు ఇస్తూనే ఉండాలి. రోజుకు కనీసం పదిసార్లు అయినా ఇవ్వాలి. ఆరు నెలలు దాటాక పాలు పూర్తిస్థాయిలో సరిపోయే అవకాశం ఉండదు. పాలు ఇస్తూనే మరోపక్క అనుబంధ పౌష్టికాహారం అందించాలి. వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారాన్ని క్రమబద్ధంగా తీసుకోవాలి. **-డాక్టర్ లక్ష్మి, గైనకాలజిస్ట్, సామర్లకోట**

తల్లీబిడ్డలకు ఆరోగ్యం



అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులకు ముందుగానే అవగాహన కల్పిస్తున్నాం. శిశువు జన్మించాక వీలైనంత త్వరగా ముర్రుపాలు ఇవ్వాలని చెప్తున్నాం. ఇది తల్లి, బిడ్డకు ఆరోగ్యకరం. బిడ్డకు ఆరు మాసాలు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. బిడ్డకు అవసరమైన శక్తి తల్లిపాల ద్వారానే వస్తుంది.

వై.విజయశ్రీ, సీడీపీవో, ఐసీడీఎస్ పి.గన్నవరం ప్రాజెక్టు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

తల్లి పాల విలువపై అవగాహన కల్పిస్తాం



గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల వల్ల కలిగే ఉపయోగాలపై వారోత్సవాల్లో అవగాహన కల్పిస్తాం. అంగన్వాడీ కార్యకర్త నుంచి మహిళా-శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వారంతా తల్లిపాల విశిష్టతను చాటి చెప్తారు. వైద్య-ఆరోగ్య శాఖకు చెందిన వైద్యులు, ఇతర సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేస్తాం.

సీహెచ్ లక్ష్మి, ఐసీడీఎస్ పీడీ, కాకినాడ జిల్లా

మహిళాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

- రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిత శాఖల మంత్రి శ్రీనివాస్



కడియంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్, గోరంట్ల

కడియం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మహిళ బాగుంటే.. ఆ కుటుంబం బాగుంటుంది.. అనే ఉద్దేశంతో మహిళాభ్యున్నతికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిత శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం కడియంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆధ్వర్యంలో ఏడాది 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దృష్ట్యా గతంలోనే రూ. 10 వేల విలువ చేసే దీపం పథకాన్ని ఎంతోమంది మహిళలకు ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు అందజేశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడు 30 ఏళ్ల కిందటే రూ.10 వేలు పొదుపు ఇస్తాం.. మీరు రూ.10 వేలు కలిపి అభివృద్ధి చెందండి అని పదిమంది మహిళా సభ్యులతో డ్వాక్రా సంఘాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టారని, అటువంటి డ్వాక్రా సంఘాలు ఐదేళ్ల తరువాత దేశంలో అన్ని రాష్ట్రాల్లో నెలకొల్పారన్నారు. ప్రతీ ఏటా లక్ష మంది పారిశ్రామికవేత్తలను తయారుచేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు ఇచ్చారన్నారు. అందుకోసం మహిళలకు రుణాలు ఇప్పించడంతో పాటు వారికి శిక్షణ ఇప్పిస్తున్నట్టు తెలిపారు. వారి పిల్లల చదువుకోసం, వివాహాల కోసం, ఆరోగ్యం కోసం ఇలా స్త్రీనిధి కింద మహిళలకు రూ.లక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు. కూటమి ఏర్పడిన ఏడాది కాలంలో గత నాలుగు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా 27 వేల కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 90 వేల కోట్ల రుణాలు మహిళలకు ఇవ్వనున్నామన్నారు. అలాగే అర్హులైన ప్రతీ ఒక్కరికి రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న వారికి రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్‌ను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతులకు ఆగస్టు నెల నుంచి రూ.7 వేల చొప్పున 2 దఫాలుగాను, ఓ దఫా రూ.6 వేల చొప్పున మొత్తం రూ. 20 వేలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద కోట్లాది రూపాయలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, కూటమి పాలనలో ఇప్పటివరకు ప్రతీ గ్రామంలో రూ.25 లక్షల నుంచి రూ. 50 లక్షల అభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చేవారిని బెదరగొట్టి పెట్టుబడులు రాకుండా చేశారని, అయితే కూటమి ఏర్పడిన ఏడాది కాలంలో రాష్ట్రానికి రూ. 8 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. హైదరాబాదులో హైటెక్ సిటీ మాదిరిగా ప్రస్తుతం అమరావతి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గతంలో ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన నాయకుడి వల్ల 20 ఏళ్ల రాష్ట్రాభివృద్ధి వెనుకకుపోయిందని మంత్రి శ్రీనివాస్ ఆరోపించారు.

స్కిల్ డెవలప్‌మెంట్, పీఏసీఎస్ డిజిటలైజేషన్‌లో ఏపీకి ప్రాధాన్యత

- ఎంపీ సతీష్‌బాబు ప్రశ్నకు కేంద్ర మంత్రుల సమాధానం

కాకినాడ సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్, పీఏసీఎస్ డిజిటలైజేషన్‌లో ఏపీకి సహాయం, ప్రాధాన్యత ఇస్తున్నట్టు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రులు సమాధానం ఇచ్చారు. నైపుణ్యాభివృద్ధి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డిజిటలైజేషన్ రంగాల్లో రాష్ట్రానికి ఇస్తున్న ప్రాధాన్యపై ఎంపీ కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ ఫ్యూచర్ స్కిల్స్ డిజిటల్ టెక్నాలజీ శిక్షణలో భాగంగా కాకినాడలో ఇప్పటివరకు 192 మందికి రూ. 13.20 లక్షలు వెచ్చించి శిక్షణ ఇచ్చామన్నారు. పీఏసీఎస్ డిజిటలైజేషన్ అంశంపై కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్‌షా సమాధానమిస్తూ ఏపీలో 2037 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా, అందులో 2020 కేంద్రాల్లో ఈ ఏడాది జూన్ నాటికి ఈఆర్‌పీ వ్యవస్థ అమలులోకి వచ్చిందన్నారు. మిగిలిన 17 పీఏసీఎస్‌ల డిజిటలైజేషన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

అష్ట జ్యోతిర్లింగాలకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులు

రావులపాలెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): అష్ట జ్యోతిర్లింగాలు, పంచద్వారకాలకు రావులపాలెం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక నాన్ ఏసీ, స్లీపర్ కోచ్ బస్సులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రావులపాలెం డిపో నుంచి బయలుదేరి బసవకళ్యాణ్, తుల్జాపూర్, భీమశంకరజ్యోతిర్లింగం, పర్లిబైద్యనాథ్ జ్యోతిర్లింగం, షిర్డీ, గృష్ణేశ్వర్, జ్యోతిర్లింగం, ఎల్లోరా, నాసిక్, త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం, ఢాకోర్, నిష్కలంక మహాదేవ్, బాగ్దాన, సోమనాథ్ జ్యోతిర్లింగం, నాగేశ్వరజ్యోతిర్లింగం, ద్వారక, బేట్ ద్వారక, ముదేరా, నాథద్వార్, రాజ్యసమండ కంక్రోలి, ఉజ్జయిని మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగం, ఓంకారేశ్వరజ్యోతిర్లింగం, ఏకవిరిక శక్తి పీఠం, బాసర దర్శనాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ నెల 25వ తేదీన బస్సు బయలుదేరి తిరిగి సెప్టెంబరు 8వ తేదీన రావులపాలెం డిపోకు చేరుకుంటుందన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి టిఫిన్‌తో కలిసి టిక్కెట్టు ధర రూ. 21000గా నిర్ణయించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలకు అసిస్టెంట్ మేనేజర్ 7382911871, 9959225549 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మంగళగిరి డీఐజీ ప్రత్యేక పూజలు



సుదర్శన హోమంలో పాల్గొన్న డీఐజీ లక్ష్మి దంపతులు

సర్పవరంజంక్షన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ రూరల్‌లో వెలసిన రాజ్య లక్ష్మీ సమేత భావనారాయణ స్వామి వారిని గురువారం మంగళగిరి డీఐజీ ఎన్ఎస్‌జే లక్ష్మి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా సుదర్శన హోమంలో పాల్గొన్నారు. వీరికి ఆలయ ఈవో టీవీ సూర్యనారాయణ ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలుకుతూ ఆలయ విశిష్టత, చరిత్ర గురించి వివరించారు. అనంతరం స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో ఉత్తమ క్రమశిక్షణ

- ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ అధికారి నర్సింగ్ సైలాని

పెద్దాపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఎన్‌సీసీలో చేరితే ఉత్తమ క్రమశిక్షణ అలవడుతుందని ఐడీఎస్ఎస్‌సి, ఏపీ, తెలంగాణ ఎన్‌సీసీ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలాని అన్నారు. గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురంలోని శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో జరుగుతున్న ఎన్‌సీసీ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే కష్టాల నుంచి ఎన్‌సీసీ బయటపడేసి ఉత్తమ జీవితానికి బాటలు వేస్తుందన్నారు. పాఠశాలలో వసతి బాగుందని ప్రశంసిస్తూ డైరెక్టర్ సీహెచ్ విజయ్‌ప్రకాష్‌ను సత్కరించారు. అనంతరం ఆంధ్ర, తెలంగాణకు సంబంధించి ఐడీఎస్ఎస్‌సీ టీం టీషర్ట్స్‌ను ఆవిష్కరించారు. రైఫిల్ షూటింగ్‌లో ఎంపికైన విద్యార్థులకు కిట్స్ అందజేశారు. కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్‌మోహన్ అగర్వాల్, కల్నల్ హెచ్ఎస్ మౌనిక, మేనేజర్ మహమ్మద్ ఆసిఫ్, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

పార్మా- అకడమిక్‌లతో స్థిరమైన అభివృద్ధి

- ఆదికవి నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ
- స్థిరమైన వృద్ధికి ఔషధ-విద్య సమన్వయంపై అంతర్జాతీయ వర్క్‌షాప్



వీసీను సన్మానిస్తున్న అధ్యాపకులు

దివాన్‌చెరువు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఆవిష్కరణలతోనే ఔషధ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, సామాజిక అవసరాలను పరిశోధనలు తీర్చినపుడు విద్యారంగం ఔచిత్యం పొందుతుందని ఆదికవి నన్నయ వర్సిటీ వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. దివాన్‌చెరువులోని వర్సిటీలో స్థిరమైన వృద్ధికి ఔషధ-విద్య సమన్వయం అనే అంశంపై గురువారం అంతర్జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థిరమైన ఆవిష్కరణలను పెంపొందించడానికి ఔషధ పరిశ్రమ, విద్యా పరిశోధన కలిస్తే అత్యాధునిక అవకాశాలు, సహకార మార్గాలను కనుగొనవచ్చన్నారు. పర్యూ లైఫ్‌సైన్సెస్ గ్రూప్ భారత్, యూకే ఆపరేషన్స్ చీఫ్ హెచ్ఆర్ డాక్టర్ కుమార్‌రాజా చిట్టూరి మాట్లాడుతూ ఔషధ రంగంలో మానవ వనరుల ఆవశ్యకత, నైపుణ్యాభివృద్ధిపై ప్రసంగించారు. అమెరికా నుంచి ఫార్మా స్యూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డాక్టర్ విష్ణు మారిశెట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే మద్రాస్ ఐఐటీ నుంచి ప్రొఫెసర్ బీరయ్య బైరి, బయోఎగ్రికో సొల్యూషన్స్ డైరెక్టర్ బి.సతీష్‌మోహన్ హాజరై పలు విషయాల గురించి వివరించారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, వర్క్‌షాప్ కన్వీనర్ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, కో-కన్వీనర్ కె.దీప్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక యాత్రకు .. ఇండియన్ రైల్వే శ్రీకారం

- సెప్టెంబర్ 9న మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష యాత్ర ప్రారంభం

కాకినాడ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పవిత్ర పుణ్య క్షేత్ర దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ అండ్ టూర్ టైమ్స్ డైరెక్టర్ విఘ్నేష్ జీ తెలిపారు. గురువారం కాకినాడ ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష యాత్ర పేరుతో ఈ యాత్ర సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుందన్నారు. ఇందులో గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్, కాజీపేటస్టేషన్లో యాత్రికులు రైలు ఎక్కే వీలుందన్నారు. 15 రోజులపాటు జరిగే ఈ యాత్రకు ఇండియన్ రైల్వేస్, భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు, సౌత్ స్టార్ రైలు, భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వశాఖ గుర్తింపు పొందిన టూరిస్ట్ రైలు ఆపరేటర్ 'టూర్‌టైమ్స్ నడుంబిగించిందన్నారు. ఈయాత్రలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారకా, సిద్ధపూర్, మధుర, అయోధ్య, ప్రయాగ్‌రాజ్, వారణాసి, గయ కవర్ చేస్తామన్నారు. టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ యాత్రికులకు దక్షిణ భారత భోజనం, ఇతరత్రా సదుపాయాలు ట్రైన్ లోపల కల్పిస్తున్నామన్నారు. ఈ ప్యాకేజీపై ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఇతర వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టూర్‌టైమ్స్‌ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చన్నారు.

'గోదావరి' తగ్గుముఖం

ధవళేశ్వరం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రెండురోజులుగా తగ్గుముఖం పడుతున్న గోదావరి వరద ప్రవాహం గురువారం మరింత తగ్గింది. సాయంత్రానికి ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి 4,52,898 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల కోసం తూర్పు డెల్టాకు 4,800 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 2600 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 7000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద తగ్గుముఖం పడుతున్న నీటిమట్టం గురువారం సాయంత్రానికి 29.20 అడుగులుగా నమోదయింది.

కొవ్వూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలి : ఎంపీ

కొవ్వూరు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్‌ను పునరుద్ధరించాలని రైల్వే బోర్డు ఛైర్మన్‌కు బీజేపీ నేత, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఢిల్లీలోని రైల్వేభవన్‌లో ఛైర్మన్ సతీష్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరం, గోదావరి, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి రైల్వేస్టేషన్లలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు.

కమ్మేసిన కారు మబ్బులు



గురువారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని పుష్కరాల రేవులో కారుమబ్బులు కమ్మేశాయి. శివుడు, పుష్కరాల రేవులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పడిన చూడముచ్చటైన దృశ్యాలు

–స్టాఫ్ ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం



హాకీ పోటీలకు సర్వం సిద్ధం

- క్రీడాకారుల రాకతో సందడిగా మారిన మైదానం
- నేటి నుంచి జాతీయ జూనియర్స్ హాకీ టోర్నమెంట్
- దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి క్రీడాకారుల రాక
- 600 మంది క్రీడాకారులు, కోచ్‌లు
- ఏర్పాట్లను పరిశీలించిన అధికార యంత్రాంగం

కార్పొరేషన్(కాకినాడ), జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో శుక్రవారం నుంచి జరుగనున్న 15వ జాతీయ మహిళా జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్‌కు సంబంధించి ఏర్పాట్లను జిల్లా అధికార మంత్రాంగం సర్వంసిద్ధం చేసింది. రెండు మూడు రోజుల ముందు నుంచే క్రీడాకారులు ఆయా రాష్ట్రాల నుంచి క్రీడామైదానానికి చేరుకోవడంతో క్రీడా మైదానం సందడిగా మారింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. 50మంది పీడీలు ఈ క్రీడలను పర్యవేక్షించనున్నారు. జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఆధ్వర్యంలో జిల్లా మంత్రాంగం గత పదిరోజులుగా వచ్చిన క్రీడాకారుల వసతి వంటి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సర్వం సిద్ధం చేశారు. వచ్చిన క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టారు. గురువారం ఫ్రీడమ్ మైదానంలో క్రీడాకారులు సందడిగా కనిపించారు. కొంతమంది క్రీడాకారులు గుంపులు గుంపులుగా సేద తీరుతున్నారు. మరికొందరు వారు క్రీడా పరికరాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇంకొంతమంది హాకీ మైదానంలో ప్రాక్టీస్ చేస్తూ కనిపించారు. మరి కొంతమంది కాకినాడ బీచ్‌కు వెళ్లి సందర్శించారు. 12వ తేదీ వరకు జరుగునున్న ఈ పోటీలు ముగిసేవరకు క్రీడా మైదానంతో పాటు క్రీడాకారులతో కాకినాడ నగరం సందడిగా మారనుంది.



హాకీ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారిణులు

వసతి సౌకర్యం..

సామర్లకోటలో ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ (ఈటీసీ), సర్వే ట్రైనింగ్ అకాడమీ (ఎస్‌టీఏ), టీటీడీసీ క్యాంపస్, కాకినాడలో జేఎన్టీయూ ఉమెన్స్ హాస్టల్, బాలాచెరువు సెంటర్ జీఎంసీ బాలయోగి అంబేడ్కర్ హాస్టల్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ హాస్టల్, శ్యామ్ ఇన్‌స్టిట్యూట్, అచ్చంపేట ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ ప్రాంతాల్లో క్రీడాకారులకు వసతి సౌకర్యం కల్పించారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులకు శిక్షణ ఇస్తాం

- హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 31 (ఆంధ్రజ్యోతి):కాకినాడ జిల్లా క్రీడామైదానంలోని హాకీ ఫీల్డ్‌వద్ద హాకీ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యులు శుక్రవారం నుంచి జరిగే 15వ జాతీయ మహిళా జూనియర్ హాకీ ఛాంపియన్‌షిప్‌కు సంబంధించి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు ఎం.నిరంజన్‌రెడ్డి, కార్యదర్శి బి.చాణుక్యరాజు, జి.హర్షవర్ధన్ మాట్లాడుతూ ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపికచేసి ఢిల్లీలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణా కాలంలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఇండియా హాకీ టీంకు ఎంపిక చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు, కోచ్‌లు ఈ పోటీలో పాల్గొంటారని తెలిపారు. స్థానికంగా 50 మంది పీడీలు పర్యవేక్షణ చేస్తారన్నారు. 2026-27లో జరిగే జూనియర్ ఉమెన్స్ ఇండియా హాకీ జట్టును తయారుచేసి పోటీలకు పంపేందుకు సిద్ధం చేస్తున్నామన్నారు. కాకినాడలో 12వ తేదీన హాకీ జూనియర్ ఉమెన్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీలను దిగ్విజయంగా నిర్వహించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జిల్లా కలెక్టర్ షాన్మోహన్ మాకు అన్నిరకాలుగా పూర్తి సహాయసహకారాలు అందిస్తున్నారన్నారు. వీరితో పాటు స్థానికంగా ఉన్న డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్, హాకీ సీనియర్ కోచ్ వి.రవిరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు సహాయసహకారాలు అందించి సమిష్టిగా పనిచేసి టోర్నమెంట్‌ను విజయవంతం చేసి హాకీ ఆంధ్రప్రదేశ్‌కు పేరుప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి

మతిస్థిమితం లేని వ్యక్తి జగన్

- ఆయన పర్యటనలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- రాజమహేంద్రవరం ఈఎస్‌ఐ ఆసుపత్రిలో అంబులెన్స్ సర్వీసులు ప్రారంభం
- ఈఎస్‌ఐ ఆసుపత్రి నూతన భవనాన్ని సెప్టెంబరులో ప్రారంభిస్తామని వెల్లడి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

రాజమహేంద్రవరంఅర్బన్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మతిస్థిమితం లేని వ్యక్తి అని, ఆయన పర్యటనలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆరోపించారు. రాజమహేంద్రవరంలో నిర్మాణంలో ఉన్న ఈఎస్‌ఐ నూతన భవనాన్ని ఈ ఏడాది సెప్టెంబరులో ప్రారంభిస్తామని వెల్లడించారు. గురువారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని ఈఎస్‌ఐ ఆసుపత్రిలో సీఎస్‌ఆర్ నిధులతో యూనియన్ బ్యాంకు సమకూర్చిన అత్యాధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. మంత్రి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అన్నారు. అన్నవరం, తిరుపతి ఈఎస్‌ఐ ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరుస్తామని, కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాజమహేంద్రవరం ఈఎస్‌ఐ ఆసుపత్రికి రోజూ 200 నుంచి 300 మంది రోగులు వైద్యం కోసం వస్తున్నారని, కార్మికులకు బీమా చెల్లింపులో యాజమాన్యాల నిర్లక్ష్యం ఉంటే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. త్వరలో అమరావతిలో 150 పడకలతో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించనున్నామన్నారు. ఫ్యాక్టరీలు, ఇతర కర్మాగారాల్లో జీరో ఇన్సిడెంట్స్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఫ్యాక్టరీలకు అనుమతులు మంజూరు చేయబోమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీమా మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ వి.ఆంజనేయులు, యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఏ.విశ్వేశ్వరరావు, ఈఎస్‌ఐ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ స్టేట్ ఛాంపియన్‌గా

రాజమండ్రి కుర్రోడు మోహిత్ ఎంపిక



ఛాంపియన్‌షిప్ ట్రోఫీని అందుకుంటున్న మోహిత్

రాజమహేంద్రవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్టేట్‌చాంపియన్ 2025 టైటిల్‌ను రాజమహేంద్రవరం కుర్రాడు సాధించాడు. దీంతో చారిత్రక రాజమహేంద్రవరానికి క్రీడా పరంగా కూడా మళ్లీ పేరు వచ్చింది. రాజమహేంద్రవరానికి చెందిన కొత్తపల్లి బాలు కుమారుడు కొత్తపల్లి మోహిత్ (18) ఈ టైటిల్ ను సాధించారు. ఈనెల 28నుంచి 31వరకూ తిరుపతిలో చిత్తూరుజిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్ బాడ్మింటన్ చాంపియన్‌షిప్-2025 పోటీలను మెన్ అండ్ విమెన్ విభాగాలలో నిర్వహించారు. గురువారం ఫైనల్ పోటీలలో మెన్ విభాగంలో కొత్తపల్లి మోహిత్ విజేతగా నిలిచాడు. రాజమహేంద్రవరానికి చెందిన మోహిత్ సుమారు 10ఏళ్ల నుంచి ప్రాక్టీస్ చేస్తున్నారు. 18ఏళ్ల వయస్సుగల ఈ యువకుడు విజయవాడలో బీబీఏ చదువుతున్నారు. ప్రతిష్ఠాత్మకమైన బ్యాడ్మింటన్ పోటీలలో స్టేట్ చాంపియన్‌గా ఈప్రాంత యువకుడు నిలవడంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రమంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆదిరెడ్డివాసు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, అనుశ్రీ అధినేత సత్యనారాయణ తదితరులు ఈ యువకుడిని అభినందించారు.యువకుడి తండ్రి బాలు మాట్లాడుతూ తన కుమారుడు ఛాంపియన్‌గా నిలవడం చాలా ఆనందంగా ఉందని, త్వరలో ఏడు రాష్ట్రాల పరిధిలో జరిగే సౌత్‌జోన్ పోటీలకు హాజరుకానున్నాడని, నవంబరు లేదా డిసెంబర్‌లో జరిగే నేషనల్ ఛాంపియన్‌షిప్ పోటీలకుస్టేట్‌చాంపియన్‌గా పాల్గొంటాడన్నారు.

ముగిసిన టేబుల్ టెన్నిస్ పోటీలు

- జాతీయస్థాయి పోటీలకు 42 మంది విద్యార్థుల ఎంపిక



విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న దృశ్యం

ఎటపాక, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఎటపాక జవహర్ నవోదయ విద్యాలయంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న రీజనల్ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ పోటీల్లో పాల్గొన్న 96 మంది విద్యార్థుల్లో 42మంది విద్యార్థులు నేషనల్‌స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైనట్లు నవోదయ విద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఇందులో 21మంది బాలికలు, 21 మంది బాలురు ఎంపికైనట్లు చెప్పారు. అండర్-14 బాలికల నుంచి ఏడుగురు, అండర్-14 బాలుర నుంచి ఏడుగురు, అండర్-17 బాలికల నుంచి ఏడుగురు, అండర్-17 బాలుర నుంచి ఏడుగురు, అండర్- 19 బాలికల నుంచి ఏడుగురు, అండర్-19 బాలుర నుంచి ఏడుగురు విద్యార్థులు సెలక్ట్ అయ్యారు. వీరంతా ఈనెలలో అస్సాంలో జరు గనున్న నేషనల్‌స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొననున్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ మెడల్స్‌తోపాటు సర్టిఫికెట్లను అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన క్లస్టర్ల విద్యార్థులకు కూడా మెమొంటోలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

తాళ్లరేవు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా తాళ్లరేవు మండలం కోరింగ వద్ద 216 జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. ఎస్‌ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం పెదమడి గ్రామానికి చెందిన మందపాటి సుబద్రమ్మ (67), ఆమె భర్త సూర్యనారాయణరాజు కాకినాడ కారులో వెళ్లి తిరిగివస్తుండగా కోరింగ పోలీసుస్టేషన్ ప్రాంతంలో యానాం నుంచి కాకినాడ వెలుతున్న ఆర్టీసీ బస్సును అదుపుతప్పి ఢీకొట్టింది. దీంతో సుబద్రమ్మ అక్కడికక్కడే మరణించింది. సూర్యనారాయణరాజుకు గాయాలు కాగా కాకినాడ ఆసుపత్రికి తరలించారు. సుబద్రమ్మ మృతదేహాన్ని అంబులెన్స్‌లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి మార్చురీకి పోలీసులు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు.



సంఘటనాస్థలంలో మృతిచెందిన సుభద్రమ్మ

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

WANTED

కాకినాడ మెయిన్‌రోడ్‌లో నూతనంగా ప్రారంభించు జ్యూయలరీ అండ్ టెక్స్‌టైల్స్ షోరూంలో వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను (డేటా ఎంట్రీ, సిస్టమ్ ఆపరేటింగ్‌లో అనుభవం ఉండాలి) మరియు షాపులోకి వర్కర్స్ కావాలి. 10th, Inter, అర్హత వారికి జీతం రూ.18000/- డిగ్రీ వారికి జీతం రూ.20,000/- మరియు ఇంటిలో వంట, ఇంటి పనులు చేయుటకు 35 సం॥లోపు ఆడ పని మనిషి కావలెను. జీతం రూ.22000/- కాకినాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కాంటాక్ట్:6301943220, 8008440189.

Ajd:244771

CHANGE OF NAME

★ I, PALURI SUNEETHA, W/o Adabala Chakrarama Rao, R/o.D.No.2-80, Lutukurru, Mamidikuduru, Dr.B.R. Ambedkar Konaseema Dist, PIN-533247, have changed my name from ADABALA SUNEETHA to PALURI SUNEETHA, Henceforth, I shall be known as PALURI SUNEETHA AJH-2739

4 Lines CLASSIFIED Rs.230/- Only

బాలికపై అత్యాచారం

- పోక్సో చట్టం కింద కేసు నమోదు

అల్లవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రేమించుకుందాం.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి 16 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ యువకుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అల్లవరం మండలం ఒక గ్రామంలో ఒక బాలికను నమ్మించి అయినవిల్లి మండలం మాగాం గ్రామానికి చెందిన నవుండ్రు రాకేష్ అనే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడని బుధవారం బాలిక తల్లిదండ్రులు అల్లవరం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికను అత్యాచారం చేసిన అభియోగంపై నవుండ్రు రాకేష్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని అల్లవరం ఎస్‌ఐ బి.సంపత్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

కొవ్వూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): అనారోగ్యానికి గురై మనస్తాపం చెంది ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని వ్యక్తి మృతి చెందినట్లు కొవ్వూరు పట్టణ హెడ్ కానిస్టేబుల్ ఆర్.సత్యనారాయణ తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం పట్టణంలోని క్రిస్టియన్‌పేటకు చెందిన చిగురుపాటి శ్రీనివాస్ (56) టీవీ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. భార్య ప్రియదర్శిని, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో అప్పులుచేసి వైద్యం చేయించుకున్నాడు. అనారోగ్యం కుదుటపడకపోవడంతో మనస్తాపం చెంది జూలై 30వ తేదీన రాత్రి ఇంట్లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం లేచి చూసేసరికి ఫ్యాన్‌కు వేలాడుతున్న భర్తనుచూసి భార్య ప్రియదర్శిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ సత్యనారాయణ తెలిపారు.

జాతీయస్థాయి వర్క్‌షాపులో

తొండవరం విద్యార్థికి ఉత్తమ ప్రదర్శన అవార్డు

- ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైన ప్రాజెక్టు

అంబాజీపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టు ప్రజెంటేషన్, వర్క్‌షాపు 2025ను పురస్కరించుకుని నాలుగు రోజులపాటు న్యూఢిల్లీ, గలగోటియ యూనివర్శిటీ నోయిడ, ఉత్తరప్రదేశ్‌లలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం తొండవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి సోము ఈశ్వరశ్రీరామ్‌తేజ, ఉపాధ్యాయుడు కందాల గణేష్ నరసింహం పాల్గొన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేటివ్ సెల్, ఏఐసీటీయూ ద్వారా జాతీయస్థాయికి ఎంపికైన 39ప్రాజెక్టులను గలగోటి యూనివర్శిటీ నోయిడ, ఉత్తరప్రదేశ్‌లో వర్క్‌షాపు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఏఐసీటీఈ అసిస్టెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. 2024 విద్యాసంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికై ప్రదర్శించబడిన తొండవరం హైస్కూల్‌కు చెందిన కార్బన్‌డైయాక్సైడ్ ఫిల్టర్ ప్రాజెక్టు సస్టైనబుల్ డవలప్‌మెంట్ విభాగం నుంచి జాతీయ ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. ఈ కార్బన్‌డైయాక్సైడ్ ఫిల్టర్ ప్రాజెక్టు పేటెంట్ పొందడంలో మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ తమవంతు సహకారం అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా జూలై 29న న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ డే సదస్సుకు మా ప్రాజెక్టు ప్రతినిధుల ద్వారా ఆహ్వానం అందడంతో పాల్గొన్నామని ఉపాధ్యాయుడు నరసింహం తెలిపారు. ఈ జాతీయస్థాయిలో పోటీలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ప్రత్యేక ఇన్నోవేషన్ కోటాలో ప్రాధాన్యం ఇస్తామని ఏఐసీటీఈ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. దీంతో ఉపాధ్యాయుడు నరసింహంతోపాటు విద్యార్థి శ్రీరామ్‌తేజను హెచ్‌ఎం కేశవాచార్యులతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థి, ఉపాధ్యాయుడు

దారి దోపిడీ ఘటనపై

సాగుతున్న విచారణ

- సీసీ కెమెరాల పుటేజీ, సెల్ టవర్ల డేటా సేకరణ
- అనుమానితులను ప్రశ్నిస్తున్న పోలీసులు

గొల్లప్రోలు, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా గొల్లప్రోలు పట్టణ శివారు చెందుర్తి రోడ్డులో జరిగిన భారీ దారి దోపిడీ ఘటనలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. వారు సీసీ పుటేజీలు, సెల్ టవర్ల డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు. పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కాకినాడ ఎస్‌డీపీవో మనీష్‌దేవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఐదు దర్యాప్తు బృందాలు వివిధ కోణాల్లో విచారణ సాగిస్తున్నాయి. సమీర్ ప్రజావత్ ప్రయాణించినట్టు చెబుతున్న మార్గంలోని సీసీ కెమెరాలను పరిశీలించడంతో అతను చెప్పిన సమయాల్లోని డేటాను సేకరించారు. అతను తిరిగి మార్గంలోని సెల్‌టవర్ల పరిధిలో కాల్‌డేటాలను విశ్లేషిస్తున్నారు. దారి దోపిడీకి పాల్పడిన నలుగురు ఆగంతకులు ఎవరు, వీరు పాత నేరస్తులు, లేకుంటే సమీర్‌కు పరిచయం ఉన్న వారా తదితర అంశాలను పరిశీలించారు. ఇటీవల చోరీలకు పాల్పడిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అయితే సమీ ర్ చెబుతున్న విషయాలకు, సీసీ కెమెరాల్లో లభించిన డేటా మధ్య పొంతన కుదరట్లేదని తెలిసింది. విచారణలో పిఠాపురం శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ, సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు పాల్గొన్నారు.



సీసీ పుటేజీల డేటాను పరిశీలిస్తున్న గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ తదితరులు

రక్షణ కల్పించండి సారూ!

- ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట



ఎస్పీని కలిసి బయటకు వస్తున్న ప్రేమ జంట

కాకినాడక్రైం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రేమించి పెళ్లి చేసుకున్న తమకు తమ కుటుంబీకుల నుంచి ప్రాణహాని ఉందని ఓ ప్రేమజంట గురువారం ఎస్పీ జి.బిందుమాధవ్‌ను ఆశ్రయించింది. ప్రేమ జంట తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాకినాడజిల్లా కాకినాడరూరల్ మండలం సర్పవరం గ్రామానికి చెందిన యాళ్ళ రమ్య, సామర్లకోట మండలం నవర గ్రామానికి చెందిన వాకపల్లి సాయిగణేష్ రెండేళ్లుగా ప్రేమించుకున్నారు. అయితే ఇరువురి పెద్దలకు ప్రేమ విషయం తెలిసిన వారి పెళ్లికి ఒప్పుకోలేదు. ఈ నేపథ్యంలో మేజర్లైన ఇద్దరూ అన్నవరం వెళ్లి సత్యనారాయణస్వామి సన్నిధిలో ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నారు. సాయి గణేష్‌పై రమ్య కుటుంబీకులు సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో కిడ్నాప్ కేసు పెట్టారు. తనను సాయి గణేష్ బలవంతంగా తీసుకెళ్లలేదని, ఇద్దరం ఇష్టపూర్వకంగానే పెళ్లి చేసుకున్నామని రమ్య మీడియాకు వివరించింది. తన తల్లి, అన్నయ్య తమను చంపేందుకు ప్రణాళిక రచిస్తున్నారని, రౌడీలను పెట్టి తమ కోసం గాలిస్తున్నారని రమ్య వాపోయింది. ప్రాణాపాయం ఉండి గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ ప్రాణరక్షణ కోసం ఎస్పీని ఆశ్రయించాల్సి వచ్చిందని రమ్య తెలిపింది. తమ పరిస్థితిని అర్థం చేసుకున్న ఎస్పీ సర్పవరం సీఐతో చెప్పి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూస్తానని ఎస్పీ హామీ ఇచ్చారని ఆ ప్రేమ జంట మీడియాకు తెలిపింది.

వానపల్లిలో క్షుద్రపూజల కలకలం

- ఆరుగురిపై బైండోవర్ కేసు

కొత్తపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): కొత్తపేట మండలం వానపల్లి గాంధీబొమ్మ సెంటర్ సమీపంలో ఒకఇంట్లో రహస్యంగా క్షుద్రపూజలు చేస్తున్నారన్న ఆరోపణలు కలకలంరేపింది. దీనికి సంబంధించి ఒక ఇంటి పెరటిలో 30అడుగుల లోతులో గొయ్యి తవ్వించి ప్రాంతం నుంచి ఆ ఇంటి యజమాని నలుగురు వ్యక్తులను తీసుకువచ్చి పూజలు చేయిస్తున్నాడని దీంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎస్‌ఐ జి.సురేంద్ర తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆ ఇంటి యజమానిని ఆరా తీయగా తమ ఇంట్లో వివాహాలు జరగడంలేదని దీంతో వాస్తుదోషం ఉన్నట్లు గుర్తించి ఇంటి పెరటిలో ఓ మూలన బావి తవ్విస్తున్నామని తెలిపారు. అయితే బావి తవ్వడానికి బయట ప్రాంతం నుంచి వ్యక్తులను ఎందుకు తీసుకువచ్చారని వారి వివరాలు సేకరించి సంబంధిత ఆరుగురుపై బండోవర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేంద్ర తెలిపారు.



వానపల్లిలో క్షుద్రపూజలకు సిద్ధం చేశారంటున్న 30 అడుగుల గొయ్యి

తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రులకు అప్పగింత

సామర్లకోట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని సామర్లకోట ట్రాఫిక్ పోలీసులు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన కూలీ బొజ్జా ఆంజనేయులు కుటుంబం సామర్లకోట రైలు దిగి విశాఖజిల్లా దువ్వాడ వెళ్లేందుకు మరో రైలు కోసం స్టేషన్‌లో ఎదురుచూస్తోంది. ఈ తరుణంలో కుమారుడు రాము కనిపిం చకపోవడంతో స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వెదికారు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో స్టేషన్ ఎదురుగానే ఉన్న ట్రాఫిక్ ఎస్‌ఐ అడపా గరగారావుకు తెలిపారు. దీంతో ఆయన ట్రాఫిక్ పోలీసులను నలువైపులా గాలించమని ఆదేశించి సీసీ కెమెరా ల్లో ఫుటేజీలను పరిశీలించారు. జయలక్ష్మి థియేటర్ రోడ్డులో బజ్జీల బండివద్ద బాలుడు రాము ఉన్నట్లు గుర్తించి అతడిని చేరదీసి తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు. ట్రాఫిక్ ఎస్‌ఐ గరగారావుతోపాటు సిబ్బందికి రాము కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



తప్పిపోయిన బాలుడిని అప్పగించిన ట్రాఫిక్ ఎస్‌ఐ

గొర్రిపూడిలో తాటాకిల్లు దగ్ధం

- రూ.1.20 లక్షల ఆస్తి నష్టం

కరప, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ తాటాకిల్లు దగ్ధమై రూ.1.20 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. గొర్రిపూడి శివారు మురుకోపోర ప్రాంతానికి చెందిన గండి అప్పలరాజు కుటుంబీకులతో కలిసి తాటాకింట్లో నివాసం ఉంటున్నాడు. వ్యవసాయ కూలీ అయిన అతడు కిడ్నీ వ్యాధికి డయాలసిస్ చేయించుకుంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో తాటాకిల్లు కాలిబూడిదైంది. ఇంట్లో ఉన్న రూ.50 వేలు నగదు, 8 క్వింటాళ్ల బియ్యం, 11కోళ్లు, రూ.20వేల విలువైన వస్తువులు, ఫర్నీచర్ అగ్నికి ఆహుతయ్యాయి. వీఆర్వో గోపాలరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకుని తహసీల్దారుకు నివేదిక అందించారు. బాధిత కుటుంబ సభ్యులను నీటిసంఘం అధ్యక్షుడు జోకా తాతాజీ, జనసేన నాయకులు రాంబాబు, అన్నవరం పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని చెప్పారు.

ఉద్యోగికి సన్మానం
అంతర్వేది, జూలై 31(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లి మండలం విద్యాశాఖ కార్యాలయంలో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్‌గా పనిచేసిన వై.కమలకుమారి పాలకొల్లుకు బదిలీ అయ్యారు. ఎంఈవోలు బి.కిశోర్‌కుమార్, ఎం.వెంకటేశ్వరరావులు, తోటి సహ ఉద్యోగులు, పార్ట్‌టైమ్ ఇనస్ట్రక్టర్లు గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
కాట్రేనికోన, జూలై31(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పాఠశాల స్థాయినుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ఎస్‌ఐ అవినాష్‌సూచించారు. ఉప్పూడి బేత్తని ఇంగ్లీషు మీడియం స్కూల్లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాటాడారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ఎలిజబెత్‌రాణి, లోకల్ మేనేజర్ సిస్టర్ దేసిమాని, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలను తక్షణం చెల్లించాలి

● ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దాల బాపూజీ ● టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమానికి శ్రీకారం


జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు బాపూజీ

అమలాపురం టౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు మద్దాల బాపూజీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు రూ.13లక్షల మందికి రూ.25వేల కోట్ల మేర బకాయిలు చెల్లించాలన్నారు. ఉద్యోగుల హక్కులు, బాధ్యతలను తెలియజేసేందుకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల రామసూర్యనారాయణ పిలుపు మేరకు ఉద్యోగులను ఐక్యం చేసేందుకు ఉద్యోగులారా రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాన్ని గురువారం అమలాపురంలో ఆయన ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ సమావేశం బాపూజీ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రభుత్వం నాలుగు డీఏ బకాయిలు చెల్లించాలని, ఎరెండ్ లీవ్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఐదేళ్లు గడిచిపోయినా పీఆర్సీ కమిటీఏర్పాటు చేయలేదని విమర్శించారు. అన్నిప్రభుత్వ శాఖల ఉద్యోగులను ఐక్యంచేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కె.వీరబాబు, జిల్లా కోశాధికారి జేపీ రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి కె.మల్లిబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ విజయ్‌కుమార్, కొప్పిశెట్టి వెంకటగణేష్, సహాయ కార్యదర్శి డి.శివకుమార్, అమలాపురం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు పి.కామేశ్వరరావు, ఎస్.ప్రకాష్, కొత్తపేట, ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు జి.సద్గుణరావు, ఎం.మూర్తి, ఎంవీవీ ప్రసాద్, డీఎస్ఎన్ మూర్తి, కొమ్ముల స్వామినాయుడు, ఎం.శ్రీమన్నారాయణ, ఎంవీవీఎన్ ప్రసాద్, ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాచవరం మెట్లకాలనీ రోడ్డు అధ్వానం

● డ్రైనేజీ మట్టితో ప్రమాదకరంగా రహదారి


మాచవరం మెట్లకాలనీలో మురుగునీటితో అధ్వానంగా మారిన రహదారి

అంబాజీపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): మాచవరం మెట్లకాలనీకి వెళ్లే రహదారి మురుగునీటితో అధ్వానంగా తయారైంది. వర్షా కాలంలో ముంపునీటితో ఈరహదారి గోతులమయంగా మారింది. అలాగే పక్కన ఉన్న డ్రైనేజీ నీరు రహదారిపైకి చేరడంతో రహదారి మరింత దారుణంగా తయారైంది. మురుగునీరు ఈరహదారిపై ప్రవహించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల డ్రైనేజీ శుభ్రం చేసి ఆ మట్టిని రోడ్డుపై వేయడంతో మరిన్ని ప్రమాదాలకు జరుగుతున్నాయి. విద్యార్థులు ఈరహదారిపై ప్రయాణించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు, రైతులు రహదారిపై ఉన్న గోతుల్లో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. డ్రైనేజీ నీరు దుర్వాసన వెదజల్లడంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీరు వెళ్లేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.2.90కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్


విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమలాపురం టౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అమలాపురంలో విద్యుత్ సమస్యలను తొలగించేందుకు సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్టు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. వడ్డిగూడెంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే ఆనందరావు శంకుస్థాపనచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వేగవంతంగా పనులు పూర్తిచేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. రూ2.90కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టినట్టు ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.రాజేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, నాయకులు కర్రి రామస్వామి, పెచ్చెట్టి విజయలక్ష్మి, మట్టా మహాలక్ష్మిప్రభాకర్, నల్లా స్వామి, బొర్రా వెంకటేశ్వరరావు, జంగా అబ్బాయివెంకన్న, అధికారి జయవెంకటలక్ష్మి-బాబ్జి, దున్నాల దుర్గ, వలవల శివరావుతో పాటు విద్యుత్‌శాఖ డీఈలు కె.రాంబాబు, విజయానంద్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి


రోళ్లపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

అమలాపురం రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రైతులను ప్రకృతి వ్యసాయం వైపు ప్రోత్సహించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రోళ్లపాలెంలోని జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను ఆయన వివరించారు. అనంతరం సమాచార హక్కు చట్టం-2005పై అవగాహన సదస్సు నిర్వహించారు. సమాచార హక్కు చట్టం విధివిధానాలు, ఉపయోగాలను శ్రీనివాస్ వివరించారు. ఈచట్టం ఏయే శాఖలకు వర్తిస్తుందో, వేటికి వర్తించదో తెలియచేశారు. అనంతరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ఎంవీవీ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగ చట్టాలపై అవగాహన
యానాం, జూలై 31(ఆంధ్రజ్యోతి):స్థానిక ఫెర్రిరోడ్డులోని ఉమా ఎడ్యుకేషనల్, టెక్నికల్ సొసైటీలో గురువారం దివ్యాంగ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మల్టీడిజేబుల్ పిల్లల తల్లిదండ్రులకు దివ్యాంగుల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. మల్టీడిజేబుల్ కోఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ వికలాంగతత్వం రకాలు, కారణాలు, బహుళ వైకల్య వ్యక్తులకు ప్రభుత్వం అందిస్తున్న సౌక్యాలు గురించి వివరించారు. వికలాంగ చట్టం-2016 ప్రకారం ఉద్యోగావకాశంలో 4శాతం రిజర్వేషన్ కల్పించడం, ఉచిత పరికరాలు, విద్యా తదితర పథకాల గురించి వివరించారు. ఫిజియోథెరపిస్టు విజయదుర్గ, సభ్యులు సుశీల, స్కూల్ ఇంచార్జి కె.శ్రీనివాస్, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'మోసపూరిత హామీలు'
పి.గన్నవరం, జూలై 31(ఆంధ్ర జ్యోతి): కూటమి ప్రభుత్వం మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు విమర్శించారు. గంటిపెదపూడి, నాగుల్లంక గ్రామాల్లో జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, యన్నాబత్తుల ఆనంద్, సాధనాల రమేష్, మెల్లం మహాలక్ష్మీప్రసాద్, పందిరి పూర్ణచంద్రరావు, దొమ్మేటి దుర్గారావు పాల్గొన్నారు.

దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు
రాజోలు, జూలై 31(ఆంధ్రజ్యోతి): దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని తాటిపాక పీహెచ్‌సీ వైద్యుడు సీహెచ్ ఫణికుమార్ అన్నారు. తాటిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సీహెచ్ ఫణికుమార్, డాక్టర్ దివ్యదర్శిని ఆధ్వర్యంలో రాజోలు గాంధీబొమ్మ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో దోమల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌యూవో ఆదినారాయణ, ఎంపీహెచ్‌ఈవో కె.త్రినాథరావు, ఎం.శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ
ఉప్పలగుప్తం, జూలై 31(ఆంధ్రజ్యోతి): కూనవరం గ్రామానికి చెందిన మామిడికుదురు మణికంఠ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,20,550 చెక్కును ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అందించారు. అమలాపురం క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కూనవరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరీసత్యనారాయణ, జనసేన నాయకుడు ఆకుల బుజ్జి, కూటమి నాయకులు ఆకుల రాము, పండు వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి రాంబాబు, మారిశెట్టి బాబి, సుందరనీడి రాజబాబు, ఆకుల కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవ సభ
అల్లవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో బోడసకుర్రు గౌతమీనగర్ వద్ద సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన పౌరహక్కుల దినోత్సవ సభ జరిగింది. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సమసమాజ స్థాపనకు ముందు ఉండాలని సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అన్నారు. పౌరహక్కుల రక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ అకృత్యాల నివారణ, అంటరానితనం నిషేధంపై అవగాహన కల్పించారు. ఉపసర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, ఆర్‌ఐ కోడూరి మన్యం, ఏఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ముత్యాల బాబి, పంచాయతీ కార్యదర్శి ఎస్.రాజమోహన్, రేళ్ల శ్రీనివాస్, బొంతు పల్లంరాజు, చింతం శ్రీను, వీఆర్వో యు.చిట్టిబాబు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలు లేకుండా చూస్తాం

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్


కేశవదాసుపాలెంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

అంతర్వేది, జూలై 31(ఆంధ్రజ్యోతి): కేశవదాసుపాలెం, శృంగవరప్పాడు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన మంచినీటి ట్యాంకులను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మంజూరుచేసిన రూ.41లక్షల పర్యావరణ పరిహార నిధులతో మంచినీటి ట్యాంకుల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈనూతన ట్యాంకులను ప్రారంభించి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. జలజీవన్ మిషన్ రూ.54లక్షల నిధులతో మోరిపోడు గ్రామంలో 60వేల లీటర్ల రెండు వాటర్ ట్యాంకులను గురువారం ప్రారంభోత్సవం చేశారు. అలాగే గ్రామంలో ఎన్‌ఆర్జీఎస్ నిధులతో నిర్మించిన పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే దేవ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతీ ఇంటికీ తాగునీటిని పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవి నాటికి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ముప్పర్తి నాని, గెడ్డం మహలక్ష్మిప్రసాద్, ఎన్నార్సై యెనుముల వెంకటపతిరాజా, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి హెచ్‌ఎంలు కృషిచేయాలి


మాస్టర్ ఫెసిలిటేటర్‌ను సత్కరిస్తున్న డీఈవో సలీంబాషా, ఏపీసీ మమ్మీ

కాట్రేనికోన జూలై 31(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు లీడర్‌షిప్ ట్రైనింగ్ దోహదం చేస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీంబాషా సమగ్రశిక్ష ఏపీసీ జి.మమ్మీ పేర్కొన్నారు. చెయ్యేరు శ్రీనివాసా ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన స్కూలు లీడర్ షిప్ శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు మిగిలిన ఉపాధ్యాయులకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ప్రతీ హెచ్‌ఎం లీడర్ షిప్ క్వాలిటీలను పెంచుకోవాలన్నారు. తరగతి గది లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఎన్‌రోల్మెంట్‌పై దృష్టి సారించకుంటే భవిష్యతులో ప్రభుత్వ పాఠశాలల ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. సమగ్రశిక్ష ఏఎంవో, కోర్సు కోఆర్డినేటర్ పి.రాంబాబు మాట్లాడుతూ జిల్లాలోని 22మండలాల నుంచి 253మంది హెచ్‌ఎంలకు సమర్థవంతంగా శిక్షణ ఇచ్చామన్నారు. సమావేశంలో సమగ్రశిక్ష సెక్టోరల్ అధికారులు బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎంఏకే భీమారావు, ఎంఈవోలు పెచ్చెట్టి శ్రీనివాస్, వైవీవీ సత్యనారాయణలు మాట్లాడారు. మాస్టర్ ఫెసిలిటేటర్స్ ఎస్.శ్రీధర్‌కృష్ణ, ఎ.రామచంద్రరావు, యిళ్ల వెంకటరమణ, వీబీఎస్కే సుందరి, నంద్యాల విజయకుమారి, పి.శ్రీరామచంద్రమూర్తి, కె.శ్రీరామకృష్ణ, బీవీ దుర్గాప్రసాద్‌లను సత్కరించారు.

యానిమేటర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు
ఐ.పోలవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): టి.కొత్తపల్లి పంచాయతీ సీతన్న చెరువులో సుమారు 20డ్వాక్రా సంఘాల నిధులకు సంబంధించి యానిమేటర్ మోరంపూడి ఐశ్వర్య అవకతవకలకు పాల్పడ్డారంటూ టీడీపీ బూత్ ఇన్‌చార్జి ఉండ్రు శివరాజుతో పాటు కొంతమంది డ్వాక్రా సంఘాల సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈఅంశంపై సంబంధిత అధికారి రమాకాంత్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఫిర్యాదుదారులు ఆరోపించారు. పసుపు, కుంకుమ, స్త్రీనిధి నిధుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక
అమలాపురం రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ మండల కార్యాలయం వద్ద జిల్లా కన్వీనర్ సీహెచ్ లోవలక్ష్మి అధ్యక్షతన గురువారం మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పిల్లలకు వండి పెట్టే మెనులు మారుతున్నా కార్మికులు పెట్టే పెట్టుబడులు, జీతాలు నెలనెలా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు నెలలకు ఒకసారి మాత్రమే పెట్టుబడి డబ్బులు వస్తున్నాయని, అవి కూడా పూర్తిస్థాయిలో విడుదల కావడం లేదన్నారు. పెరిగి పని భారంతో పాటు ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను ప్రభుత్వం పెంచాలని కోరారు. శ్రమకు తగ్గవేతనం చెల్లించడంతో పాటు ప్రభుత్వమే గ్యాస్‌ను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సీహెచ్ లోవలక్ష్మి, జె.సత్యనారాయణ, కోశాధికారిగా గోవిందరాజు, ఉపాధ్యక్షునిగా ఎంవీ రమణ, సంయుక్త కార్యదర్శిగా సుబ్బలక్ష్మి, సభ్యులుగా దుర్గ, భవానీలను ఎన్నుకున్నారు.


యానాంలో మాతృవందన యోజన నమోదు
యానాం, జూలై31(ఆంధ్రజ్యోతి): యానాం మహిళ, శిశు అభివృద్ధి శాఖలోని మహిళా సాధికారత్ హబ్, మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి మాతృవందన యోజన (పీఎంఎంవీవై) కోసం నమోదు డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించారు. యానాం స్త్రీశిశు సంక్షేమ శాఖాధికారి సూరంపుడి రాజేంద్ర ఆధ్వర్యంలో స్థానిక బల్లావారి వీధిలోని మిషన్‌శక్తి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. యానాంలోని 9అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. పీఎంఎంవీవై పథకం ద్వారా గర్భిణులకు ఆర్థిక సహాయాన్ని అందించడం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను ప్రోత్సహించడం కోసం రూపొందించిన అంశాలను వారికి వివరించారు. ముందుగా వారికి నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మిషన్ శక్తి కార్యక్రమం మహిళల సాధికారత, సంక్షేమంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాఘవ, ప్రభుత్వాసుపత్రి డాక్టర్ నర్మాథ, సిబ్బంది శశికళ, ఏఎన్‌ఎం అన్నపూర్ణ, మిషన్‌శక్తి ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిసరాల పచ్చదనానికి ప్రాధాన్యం


పేరూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం ప్రతినిధి ప్రశాంత్ తదితరులు

అమలాపురం రూరల్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్టు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-కేంద్ర ప్రభుత్వం పథక మూడు జిల్లాల అధికారి ప్రశాంత్ పేర్కొన్నారు. పేరూరు పంచాయతీ పరిసరాలను గురువారం కేంద్రం బృందం పరిశీలించింది. పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బృందం పరిశీలించింది. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు పచ్చదనంతో కళకళ్లాడడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సౌకర్యాలు, టాయిలెట్ల నిర్వహణ, తాగునీటి వసతిని పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో బృంద సభ్యులు మాట్లాడారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపి మంచి ర్యాంకింగ్‌కు సిఫార్సు చేస్తామని చెప్పారు. కేంద్ర బృందంతో పాటు సర్పంచ్ దాసరి అరుణ, ఇన్‌చార్జి హెచ్‌ఎం నాగిరెడ్డి శివప్రసాద్, కేవీఎస్ఎస్ఎంఎస్ శర్మ, ఉప్పే నరసింహారావు, శ్రీనివాసరావు, సత్యానందం, కేవీ పద్మావతి, శేషుబాల, పర్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీసుబ్బాలమ్మ దేవస్థానం ట్రస్టు బోర్డు నియామకం


అప్పన వీరన్న

అమలాపురం టౌన్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అమలాపురం గ్రామదేవత శ్రీసుబ్బాలమ్మ నూకాలమ్మ రాజ్యలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ట్రస్టు బోర్డును నియమిస్తూ దేవదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం కమిటీ సభ్యునిగా పది మందిని నియమించారు. వీరిలో అప్పన వీరవెంకటభైరవస్వామి (వీరన్న), వంటెద్దు వీరవెంకటసత్యనారాయణ, వాడ్రేవు సరోజ, గంటి నాగలక్ష్మి, పసుపులేటి రామకృష్ణ, సరిదే నాగరాజకుమారి, ఆశపు శ్రీచాముండేశ్వరి, బొల్లోజు మణిశ్రీకాంత్, అరిగెల చంద్రశేఖర్‌తో పాటు ఎక్స్ అఫిషియో సభ్యునిగా గిత్తా శ్రీను(అర్చకుడు)లను నియమించారు. దేవస్థానం చైర్మన్‌గా అప్పన వీరన్నను చైర్మన్‌గా ఎన్నుకుని, ట్రస్టీలతో త్వరలో ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సచివాలయ ఉద్యోగులకు సత్కారం
అంబాజీపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): గంగలకుర్రు అగ్రహారం సచివాలయంలో పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన ఎనిమిది మంది ఉద్యోగులను సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఐదేళ్లు వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఎం.ఎం.శెట్టి, విత్తనాల శేఖర్, కట్టా సుబ్రహ్మణ్యం, అడపా బాబ్జి, మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా బజార్ ప్రారంభం
ముమ్మిడివరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): స్థానిక అవసరాలకు అనుగుణమైన వస్తువులను తయారు చేస్తే వాటికి మంచి డిమాండ్ లభిస్తుందని నగర పంచాయతీ కమిషనర్ వి.రవివర్మ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో మెప్మాఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అర్బన్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు చేసి ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. స్వయంసహాయక సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో చీరలు, పంజాబిడ్రెస్సులు, పచ్చళ్లు, జూట్ బ్యాగులు, కొవ్వొత్తులు, పేపర్‌ప్లేట్లు, వన్‌గ్రామ్‌గోల్డ్ ఆభరణాలు విక్రయించారు. ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ, కడలి నాగు, కట్టా సత్తిబాబు, ఏఈ కె.శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణప్రసాద్, మెప్మా సీఎం ఎం.భాస్కర్, సీవో కోఆర్డినేటర్ దేవకీదేవి, ఆర్పీలు, సచివాలయ, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం
మలికిపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో శుక్రవారం ఉదయం 8నుంచి 3గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ బి.ప్రసాద్ తెలిపారు. మలికిపురం, సఖినేటిపల్లి మండలాల పరిధిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, చెట్ల తొలగింపు చేపట్టనున్నట్టు ఆయన చెప్పారు.

మామిడికుదురు, (ఆంధ్రజ్యోతి): మామిడికుదురు, రాజోలు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సంబంధిత శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు. 33కేవీ లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కోసం ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

స్థల దాతలకు సన్మానం
మలికిపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మోరిపోడులో రక్షిత మంచినీటి పథక ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దాత చెల్లుబోయిన చిట్టియ్య-రూస్సీలక్ష్మీ దంపతులను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దుశ్శాలువా కప్పి సన్మానించారు. అలాగే మండలంలో పలు రక్షిత మంచినీటి పథకం ట్యాంకుల నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈఈ శిరీషను కూడా దుశ్శాలువాతో సత్కరించారు. మోరిపోడులో రెండు రక్షిత మంచినీటి ట్యాంకులు, రెండు సీసీ రోడ్లు, ఒక రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పర్తి అలివేలు త్రివేణి, ఎంపీటీసీ బళ్ల సుభాషిణి, ఎంపీపీ వీరా మల్లిబాబు, గుండుబోగుల పెద్దకాపు, ముప్పర్తి నాని, గెడ్డం మహలక్ష్మిప్రసాద్, మాలే శ్రీనివాసనగేష్, ఎంపీడీవో సూర్యనారాయణ, బళ్ల లక్ష్మణ్, బళ్ల రాము, వలవల లక్షాధికారి కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి
అంబాజీపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో చేసిన సేవలు ఎల్లప్పుడు గుర్తింపునిస్తాయని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి ఉద్యోగవిరమణ పొందిన గుత్తుల సాయికృష్ణ సన్మాన సభ ఎంపీడీవో ఎవీఎల్ నరసింహం అధ్యక్షతన జరిగింది. ఈసంద ర్భంగా సాయికృష్ణ దంపతులను సత్కరించారు. డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీలు ముత్తాబత్తుల ప్రశాంత్, పబ్బినీడి రాంబాబు, నాయకులు విత్తనాల శేఖర్, నాగవరపు నాగరాజు, కొప్పినీడి ఈశ్వరరావు, మట్టపర్తి హరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఐ నరేష్‌కుమార్‌కు ప్రశంసాపత్రం



డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సీఐ నరేష్‌కుమార్

రాజోలు, జూలై 31(ఆంధ్రజ్యోతి): రాజోలు సర్కిల్ పరిధిలో ఓఎన్జీసీ వెల్స్, రిగ్స్ వద్ద జరుగుతున్న దొంగతనాలు, నేరాలను సమర్థవంతంగా గుర్తించి కేసులను ఛేదించినందుకు రాజోలు సీఐ టీవీ నరేష్‌కుమార్ పురస్కారానికి ఎంపికయ్యారు. విజయవాడ లెమన్ ట్రీ హోటల్‌లో జరిగిన ఓఎన్జీసీ ఆన్‌షోర్ సెక్యూరిటీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా నుంచి గురువారం సీఐ నరేష్‌కుమార్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా సీఐ నరేష్‌కుమార్‌ను ఎస్‌ఐ బి.రాజేష్‌కుమార్, మలికిపురం, సఖినేటిపల్లి ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది అభినందించారు.

పింఛన్ల పంపిణీకి సర్వం సిద్ధం
కాట్రేనికోన, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆగస్టు 1వ తేదీ నుంచి ముఖ గుర్తింపు ద్వారా వృద్ధులకు పింఛన్ల పంపిణీ చేస్తామని ఎంపీడీవో కేవీ చలం తెలిపారు. మండలంలో 10,251మందికి రూ.4,46,52,500 ఆగస్టు నెల పింఛన్లకు గురువారం విడుదల చేశామన్నారు. లబ్ధిదారుల ఫొటోలు తీసి ఆధార్‌లోని ఫొటోలతో సరిపోల్చి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. అనంతరం వారికి పింఛన్ సొమ్ము చెల్లిస్తారన్నారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా 207 వితంతు పింఛన్లు మంజూరైనట్టు ఎంపీడీవో కేవీ శర్మ తెలిపారు. ఆగస్టు ఒకటో తేదీన కొత్త పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు.

పి.గన్నవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో కొత్తగా 210 వితంతు పింఛన్లు మంజూరైనట్లు ఇంచార్జ్ ఎంపీడీవో జి.ఉమామహేశ్వరరావు తెలిపారు. పింఛన్ తీసుకుంటూ భర్త చనిపోయిన మహిళలకు కొత్త మంజూరయ్యాయన్నారు. శుక్రవారం నాగుల్లంకలో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ప్రారంభిస్తారన్నారు.

డెంగ్యూపై అవగాహన
ముమ్మిడివరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ డెంగ్యూ వ్యాధిపై అవగాహన ఏర్పరుచుకుని అప్రమత్తంగా ఉండడం ద్వారా వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దుర్గారావుదొర పేర్కొన్నారు. గురువారం ముమ్మిడివరం ఏఎంసీ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి ప్రారంభించిన ర్యాలీని జిల్లా వైద్యాధికారి డాక్టర్ దుర్గారావుదొర జెండా ఊపి ప్రారంభించారు. సబ్‌యూనిట్ అధికారులు రాజ్‌కుమార్, రామావు ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవాల ముగింపు ర్యాలీ 216జాతీయ రహదారిపై కాశివానితూము సెంటర్ నుంచి పోలీసుస్టేషన్ సెంటర్ వరకు సాగింది. పోలీసుస్టేషన్ ఎదుట రోడ్డుపై మానహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగర పంచాయతీ కార్యాలయంలో డెంగ్యూ వ్యాధిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి దుర్గారావుదొర పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


నేడు అయ్యప్పస్వామి ఆలయంలో శాంతి హోమం
మలికిపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మలికిపురం ఎత్తు వంతెన వద్ద వేంచేసి ఉన్న హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి 101 రోజులైన సందర్భంగా శుక్రవారం అప్పోలు మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో శాంతి హోమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం అష్టలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు గుండుబోగుల పెద్దకాపు, దెందుకూరి రాంబాబురాజు తెలిపారు.

ముగిసిన కార్యశాల
కాట్రేనికోన, జూలై 31(ఆంధ్రజ్యోతి):చెయ్యేరు శ్రీశ్రీనివాసా ఇంజనీరింగు కళాశాలలో కళాశాల ఏఐ, ఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో ఏఐ వినియోగం, సమస్య పరిష్కరించే విధానం, సృజనాత్మక ఆలోచనలు, వినూత్న పద్ధతులు అనేఅంశంపై రెండు రోజుల కార్యశాల గురువారం ముగిసింది. ప్రిన్సిపాల్ కె.బాబు, వై.వెంకట్, కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ, శ్రీసందీప్, టి.రవికుమార్, సాయిప్రియ, బి.రత్నరాజు, కేవీవీ బాపిరాజు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి
అల్లవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ క్రీడలు, యువజన వ్యవహారాల అనుబంధ సంస్థ మైభారత్ ఆధ్వర్యంలో నవభారత్ యువనిర్మాణ్ సంఘ్ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించింది. గురువారం అల్లవరం గుడ్డివానిచింత వద్ద శ్రీరవితేజ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. పచ్చదనమే పునాదిగా పచ్చటి భవిష్యత్తు అంశంపై విద్యార్థులు మొక్కలు నాటాలని, నవభారత్ యువనిర్మాణ్ సంఘ్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ అన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని ప్రసంగించారు. విద్యార్థులతో తల్లి కోసం మొక్క ప్రతిజ్ఞ చేయించారు. రవితేజ కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ముని, దొంగ శ్రీను, సుబ్బు, బేబి, సంజన పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభం
ముమ్మిడివరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు గురువారం ఆయన ప్రారంభించారు. రూ.8 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు నరసింహారావు శంకుస్థాపన చేశారు. రోడ్డుకు అవసరమయ్యే 12సెంట్ల స్థలాన్ని తాడి నరసింహారావు ఉచితంగా సమకూర్చారు. కార్యక్రమంలో నిమ్మకాయల రాజా, యాళ్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన


లేట్ చింద్రప్పు సుదర్శనం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండ గ్రామ కాపురస్తులు చుట్టుగుల్ల మరియమ్మ W/o ప్రభాకరరావు గారు ఇచ్చిన ప్రకటన
మా తండ్రి గారైన చింద్రప్పు సుదర్శనం S/o వెంకన్న గారు ది.5-10-2011 తేదిన ఇంటి దగ్గర పొన్నమండ గ్రామములో మరణించారు. వీరి మరణం గ్రామ పంచాయతీలో నమోదు కాబడలేదు. ఎవరికైన ఏమైనా అభ్యంతరాలు ఉన్నయెడల 10 రోజులలో తెలియజేయగలరు.
చుట్టుగుల్ల మరియమ్మ W/o ప్రభాకరరావు
డోర్‌నెం.1-96, పొన్నమండ, రాజోలు మండలం
సెల్: 9531963938

ప్రకటన


లేట్ చింద్రప్పు సత్యవతి

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండ గ్రామ కాపురస్తులు చుట్టుగుల్ల మరియమ్మ W/o ప్రభాకరరావు గారు ఇచ్చిన ప్రకటన
మా తల్లిగారైన చింద్రప్పు సత్యవతి W/o సుదర్శనం గారు ది.21-12-2022 వ తేదిన ఇంటి దగ్గర పొన్నమండ గ్రామంలో మరణించారు. వీరి మరణం గ్రామ పంచాయతీలో నమోదు కాబడలేదు. ఎవరికైన ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నయెడల 10 రోజులలో తెలియజేయగలరు.
చుట్టుగుల్ల మరియమ్మ W/o ప్రభాకరరావు
డోర్‌నెం.1-96, పొన్నమండ, రాజోలు మండలం
సెల్: 9531963938

మండపేట

నేడు శాంతి హోమం

మలికిపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మలికిపురం వద్ద ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరిగి 101 రోజులైన సందర్భంగా శుక్రవారం ఎ.మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో శాంతి హోమం జరగనుంది. మధ్యాహ్నం అష్టలక్ష్మీ అమ్మ వారికి కుంకుమార్చన జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు పెద్దకాపు, రాంబాబురాజు తెలిపారు.



అధికారులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

విధుల్లో నిర్లక్ష్యం చూపితే ఉపేక్షించేది లేదు

అధికారులకు మంత్రి సుభాష్ హితవు

ద్రాక్షారామ, జూలై 31(ఆంధ్రజ్యోతి): అధికారులు విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురం పట్టణంలోని ఒకటో వార్డులో ఉన్న టిడ్కో గృహ సముదాయంలో ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టిడ్కో గృహాల్లోని సమస్యల పరిష్కారానికి అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ టిడ్కో గృహ సముదాయాల్లోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డీఈ శ్రీకాంత్, టిడ్కో ఎస్ఈ శేషగిరి, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎమ్మెస్వో బిందు, టీడీపీ రామచంద్రపురం నియోజకవర్గం పరిశీలకులు కాకినాడ రామారావు, పట్టణ అధ్యక్షుడు శివ, జాస్తి విజయలక్ష్మి, గరికపాటి సూర్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆదాయం రూ.4.18 లక్షలు

ఆత్రేయపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి గురువారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.4,18,506 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వేగుళ్ల శ్రీకారం



జెడ్.మేడపాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): కూటమిపాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. జెడ్.మేడపాడులో నూతనంగా నిర్మించిన సచివాలయంతోపాటు రైతు సేవా కేంద్రాలను ఆయన స్థానిక నేతలతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మండపేట, అనపర్తి నియోజకవర్గపరిధిలో రైల్వే ఫ్లఓవర్ వంతెన పనులు చేపడతామన్నారు. ఇక నుంచి జెడ్.మేడపాడు ప్రజలకు రైల్వేగేటు ఇక్కట్లు ఉండవన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేను స్థానిక కూటమి నేతలు సత్కరించారు. అనపర్తి మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్, టీడీపీ సీనియర్‌నేత సిరసపల్లి నాగేశ్వరరావు, ఎంఎంసీ ఛైర్మన్ సీహెచ్ రామకృష్ణ, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనువాస్, ఇంజనీరింగ్ మండల అధికారి నాగేశ్వరరావు, జెడ్.మేడపాడు ఉపసర్పంచ్ వడ్డి అర్జునరావు, మాజీ సర్పంచ్ సంగిశెట్టి అమ్మన్న, కంచర్ల రామచంద్రరావు, తాతపూడి విన్నిబాబు, యెలుబండి నాగేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఈ.మంగరాజు, అత్తిలి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

త్రిసభ్య కమిటీలు రైతులకు ఉత్తమ సేవలందించాలి



సోమేశ్వరం సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న నేతలు

రాయవరం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘం త్రిసభ్య కమిటీ రైతులకు మెరుగైన సేవలందించడం ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చాత్రాతి జానకిరాంబాబు తెలిపారు. గురువారం మండలంలోని సోమేశ్వరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. సహకార సంఘం సీఈవో రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరమహంస, రాంబాబు తదితరులు మాట్లాడారు. అనంతరం త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా శాకా కోటేశ్వరరావు, సభ్యులుగా గుత్తుల శ్రీను, చంద్రాల గన్నిరాజులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. త్రిసభ్య కమిటీని కూటమి నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వైట్ల సతీష్, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు శాకా శ్రీను, జనసేన నేత శాకా నాగేంద్ర, చెల్లే గోపి తదితరులు పాల్గొన్నారు.

సొసైటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

రావులపాలెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): రావులపాలెం మల్లిడి తిరపయ్య వెంకటరెడ్డి కోఆపరేటివ్ సొసైటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి అన్నారు. గురువారం రావులపాలెం కోఆపరేటివ్ సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది. అధ్యక్షుడిగా మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, సభ్యులుగా దాసరి శ్రీను, జక్కంపూడి నాని బాధ్యతలు స్వీకరించారు. వారిని కూటమి నాయకులు జక్కంపూడి వెంకటస్వామి, చిలువూరి సతీష్‌రాజు, తమలంపూడి రామకృష్ణారెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, గుత్తుల రాంబాబు, వాసంశెట్టి కనికిరెడ్డి, చిన్న కేవీ, అంబటి కిషోర్ తదితరులు అభినందించారు.



రావులపాలెం సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సభ్యులు

డెంగ్యూ నివారణకు దోమల నిర్మూలనే మార్గం

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు సారధ్యంలో డెంగ్యూపై పాఠశాల విద్యార్థులు, మున్సిపల్, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు మెప్మా సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ మాసోత్సవం సందర్భంగా ర్యాలీతోపాటు మానవహారాన్ని మున్సిపల్ కార్యాలయం నుంచి ఏడిద రోడ్డులో వున్న ప్రభుత్వ పాఠశాల వరకు సాగింది. అక్కడ విద్యార్థులు మానవహారం జరిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ నుంచి వచ్చిన పి.దీనదయాల్, బిషప్ మున్సిపల్ డీఈఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్తిరాజు, ఆర్‌ఐ శాస్త్రి వైద్య సిబ్బందితో పాటు, మెప్మా సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్‌లు మలసాని సీతారత్నం, గ్రంధి శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్యనారాయణ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది



కొత్తపేటలో డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొత్తపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా జిల్లా అధికారి నక్కా వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం డెంగ్యూ, మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని కొత్తపేట మండల పరిషత్ ప్రాంగణంలో మానవహారం చేపట్టారు. అనంతరం డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారులు ఎస్.రాజబాబు, వి.వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మండలానికి 191 కొత్త పింఛన్లు మంజూరు

ఆలమూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలానికి 191 కొత్త పింఛన్లు మంజూరు అయినట్టు ఎంపీడీవో ఎ.రాజు తెలిపారు. ఆలమూరు, బడుగువానిలంక, చెముడులంక, చింతలూరు, చొప్పెల్ల, గుమ్మిలేరు, జొన్నాడ, మడికి, మోదుకూరు, మూలస్థానం, నర్సిపూడి, పెదపళ్ల, పెనికేరు, పినపళ్ల, సంధిపూడి ప్రజలకు కొత్త పింఛన్లు మంజూరు అయ్యిందన్నారు. వీటిని ఆగస్టు పింఛన్లతో పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఆలమూరులోని రాజేంద్రప్రసాద్‌కు రూ.10 వేల పింఛను మంజూరైందని తెలిపారు.

కె.గంగవరంలో 184 మందికి

కె.గంగవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలానికి 184 కొత్త పింఛన్లు మంజూరైనట్టు ఎంపీడీవో ఎస్.శ్రీనివాసు తెలిపారు. మండలంలోని అద్దంపల్లి, బాలాంత్రం, మసకపల్లి, అముజూరు, దంగేరు, కె.గంగవరం, భట్లపాలిక, సత్యవాడ, దంగేరు, కోట, కె.గంగవరం, యర్రపోతవరం, కూళ్ల, తాళ్లపొడు, కోటిపల్లి, కుడుపూరు, కుందూరు, పామర్రు, పామర్రు2(యండగండి), పాణింగపల్లి, శివ, సుందరపల్లి ప్రజలకు కొత్తవి మంజూరైనట్టు ఆయన పేర్కొన్నారు. వీటిని ఈ నెల నుంచి పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మండలానికి 205 కొత్త పింఛన్లు

రావులపాలెం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలానికి 205 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో మహేశ్వరరావు తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం గ్రామ సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారన్నారు.



ఉచ్చిలి సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ఉచ్చిలి సొసైటీ అధ్యక్షుడిగా సుబ్బరాజు ప్రమాణ స్వీకారం

ఆత్రేయపురం, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం ఉచ్చిలి ప్రాథమిక సొసైటీ అధ్యక్షుడిగా తోటకూర సుబ్బరాజు, సభ్యులుగా ఉర్రింకల నాగేశ్వరరావు, బోడపాటి సుబ్బరాయుడులు గురువారం సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు త్రిసభ్య కమిటీ సభ్యులను సత్కరించారు.



కుట్టుశిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో నరేష్‌కుమార్

మహిళలు స్వయం ఉపాధి పొందాలి

కొత్తపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ప్రతిపత్తితో ఆదాయ మార్గాలను పొందాలని కొత్తపేట ఎంపీడీవో నరేష్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ ప్రాంగణంలో బీసీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న కుట్టుశిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. వారం రోజుల్లో శిక్షణ పూర్తవుతున్న నేపథ్యంలో టైలరింగ్‌లో స్వయం ప్రతిపత్తి సాధించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ టీవోటీ పావనికుమారి, సాంకేతిక ఆపరేటర్ భవాని తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఉండే సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేయాలని ఎమ్మెల్యే వేగుళ్ల పిలుపునిచ్చారు. ఏడిద సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. దీనికి ఎమ్మెల్యే హాజరయ్యారు. త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా జి.సత్యనారాయణతోపాటు మరో ఇద్దరు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి భావితరాల భవిష్యత్ కోసమే...

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్

ద్రాక్షారామ, జూలై 31(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రగతి భావితరాల భవిష్యత్ కోసమే అని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం మాలపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. కూటమి ఏడాది పాలనను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రాధాన్యత క్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాకినాడ రామారావు, శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన లీగల్ సెల్ అడ్వకేట్లు: రామచంద్రపురంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం మంత్రి సుభాష్‌ను, టీడీపీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యంను ఏజీపీ పద్మ కుమారి ఆధ్వర్యంలో లీగల్ సెల్ అడ్వకేట్లు కలిసారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు.

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కూసంపూడి రామ కృష్ణంరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మెర్లపాలెం, తాడిపూడి తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని యాప్‌లో నమోదు చేశారు. సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను వారు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెర్ల రాము, లక్ష్మీపతి, మల్లవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ద్రాక్షారామలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఆర్డీవో అఖిల హితవు

కపిలేశ్వరపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఆసుపత్రులకు వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల అన్నారు. గురువారం అంగర పీహెచ్‌సీని ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన అవుట్ పేషెంట్ విభాగాన్ని, ల్యాబ్, ఫార్మసీ విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించి పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి. శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి రత్నకుమారి, ఎంపీహెచ్ఈవో మల్లిఖార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు, హెల్త్ సూపర్‌వైజర్లు టి. మేరీమణి, ఎం.నానిబాబు, ల్యాబ్ టెక్నీషియన్ ఆలీ, వీఆర్వో సీతామహాలక్ష్మి, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



అంగర పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆలమూరు, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఆలమూరులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఆలమూరు ఏఈ దుర్గాప్రసాద్ తెలిపారు. ఆలమూరు మెయిన్ రోడ్డు, ఎమ్మార్వో కార్యాలయం, సిద్ధార్థ హైస్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

రాయవరంలో...

రాయవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని పసలపూడి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో చెట్టుకొమ్మల తొలగింపు, లైన్ల మరమ్మతులు, చెల్లూరు సబ్‌స్టేషన్ పరిధిలో కొత్త బ్రేకర్ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ రామచంద్రపురం డీఈఈ కె.రత్నాలరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పసలపూడి సబ్‌స్టేషన్ పరిధిలో పసలపూడి రూరల్ ఫీడర్, పసలపూడి, చెల్లూరు, మాచవరం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ఉప్పలగుప్తం, జూలై 31(ఆంధ్రజ్యోతి): కూనవరం గ్రామానికి చెందిన మామిడికుదురు మణికంఠ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,20,550 చెక్కును ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అందించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

రాయవరం, జూలై 31(ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాయవరం ఎస్ఐ డి.సురేష్‌బాబు కోరారు. గురువారం సోమేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వద్దులో భాగంగా దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడు తున్నా లేక అమ్మకాలు సాగిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. మహిళలు, యువత తప్పనిసరిగా శక్తి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 1972 నెంబర్ కి సమాచారం అందజేయాలని ఎస్ఐ కోరారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రాంబాబు, సిబ్బంది లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సోమేశ్వరం హైస్కూల్‌లో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్‌బాబు

ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

కపిలేశ్వరపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని మండపేట ఎంఈవోలు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వల్లూరు ఎంపీపీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల హెచ్ఎం ముత్యాల మాణిక్యాంబ ఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మానంలో వారు మాట్లాడారు. అనంతరం అధికారులు, సహచర ఉపాధ్యాయులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయవరం, (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని రామచంద్రపురం డీవైఈవో ప్రత్తి రామలక్ష్మణమూర్తి అన్నారు. గురువారం చెల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన గొర్రెల మెహెర్ లక్ష్మణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు లక్ష్మణ, శ్రీదేవి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 వై.సూర్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకట్రాజు, మాజీ సర్పంచ్ ఎం.రాజ్‌కుమార్, హెచ్ఎం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రాయవరం మండలం చెల్లూరులో ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం



కపిలేశ్వరపురం మండలం వల్లూరులో హెచ్ఎం మాణిక్యాంబను సన్మానిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయ సిబ్బంది

ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైతే కఠిన చర్యలు

కార్యదర్శులకు ఎమ్మెల్యే హెచ్చరిక

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురైతే దానికి బాధ్యులైన కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు హెచ్చరించారు. జెడ్.మేడపాడులో జరిగిన కార్యక్రమంలో ఆయన ఉద్యోగులను హెచ్చరించారు. తప్పుచేసిన ఉద్యోగులను ఉపేక్షించేది లేదన్నారు. జెడ్.మేడపాడు పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైన ఘటనపై ఆయన మండల అధికారిని నిలదీశారు. ఆయా పంచాయతీ స్థలాలు ఆక్రమణలకు గురవడం, పక్కా భవనాలు వ్యాపార సంస్థలు నిర్మించుకోవటం వంటి అంశాల్లో స్థానిక కార్యదర్శుల పాత్ర ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తక్షణమే వాటిని తొలగించాలని ఆయన కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పారిశ్రామికవేత్త చేయూత

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): ఏడిదకు చెందిన పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం గ్రామాభివృద్ధికి తన వంతు ఆర్థిక చేయూత అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన ప్రభుత్వ పాఠశాలలో ప్లస్ 2 జూనియర్ కళాశాల నిర్మించారు. దీంతోపాటు ఇంటర్‌లో కళాశాలలో ప్రథమస్థానం సాధించిన కొమ్ము శైలజకు రూ.5లక్షలు, పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన మల్లిపూడి జాహ్నవికి రూ.2లక్షల వంతున ఆయన నగదు అందజేశారు. పదవ తరగతిలో రెండు, మూడుస్థానాల్లో నిలిచిన విద్యార్థినులు అడబాల విజయ, పాడిశెట్టి యశస్వినిలకు రూ.25వేలు వంతున మాజీ గ్రామ సర్పంచ్ చిలుకూరి శ్రీనివాసరావు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు, హెచ్ఎం జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం

ఆలయ అభివృద్ధికి కమిటీ కృషి చేయాలి

మండపేట, జూలై 31(ఆంధ్రజ్యోతి): కేశవరంలోనున్న దేవదాయ ధర్మాదాయశాఖకు చెందిన గనిపోతురాజు ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా గ్రామానికి చెందిన అల్ల రాజుతోపాటు కమిటీ సభ్యులుగా 8 మంది ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులతో వీర్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి కమిటీ పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చింతపల్లి రామకృష్ణ, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు యరగతపు బాబ్జి, టీడీపీ మండల అధ్యక్షుడు కర్రి తాతారావు, పిల్లా తాతాలు, పెన్మత్స రమేష్‌రాజు, ఉండమట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి

కపిలేశ్వరపురం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : వెదురుమూడి గ్రామ మాజీ సర్పంచ్ బెల్లం సత్యనారాయణ మృతిపట్ల వైసీపీ నాయకులు గురువారం నివాళులర్పించారు. గ్రామంలోని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గూటం సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గుణ్ణం భానుప్రసాద్, చోడే నానిబాబు, సూరిబాబు, రామకృష్ణ, గుత్తుల పుష్పాలరావు, మేడిశెట్టి దుర్గారావు, ఎంపీటీసీలు పలివెల మధు, మేడిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
తూర్పుగోదావరి జిల్లా
E.P.No.14/2018 in OS No.107/2015
బిట్వీన్:
మొగడ వీరబ్రహ్మం,
తండ్రి: రామకృష్ణ, ఏడిద,
మండపేట మండలం... డిహెచ్‌ఆర్/ప్లెయింటిఫ్
మరియు
రామిశెట్టి వినాయక పుష్కరరావు
తండ్రి నరసింహమూర్తి (లేటు),ఏడిద,
మండపేట మండలం, తూ॥గో॥జిల్లా
... జె.డి.ఆర్/డిపెండెంట్

వేలం ప్రకటన

సదరు జె.డి.ఆర్ యొక్క స్థిరాస్తిని సదరు డి.హెచ్.ఆర్ యొక్క డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ది.18-08-2025వ తేదీన సదరు గౌరవ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు ఆవరణలో వేలం వేయుదురు. కావున ఆసక్తి గలవారు ఎవరైనా సదరు కోర్టుకు ది.18-08-2025వ తేదీన హాజరై వేలంలో పాల్గొని సదరు ఆస్తిని పాడుకొనవచ్చును. వేలం యొక్క షరతుల కొరకు డి.హెచ్.ఆర్.వారి యొక్క అడ్వకేట్ గారిని గాని, కోర్టు వారి అమీనా వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరము

తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం, మండపేట సబ్-రిజిస్ట్రార్‌లో చేరిన ఏడిద గ్రామం, 10వ వార్డులో 50.375 Sq.yds గల డాబా ఇల్లు డోర్ నెం.10-16/1కు హద్దులు: తూర్పు: రామిశెట్టి వీర్రాజు మరియు ఇతరుల ఇళ్ళు పడమర: ఎమ్.మల్లిఖార్జున రావు గారి ఇల్లు, ఉత్తరం: రామిశెట్టి శ్రీను గారి ఇల్లు దక్షిణం: బి. నాగేశ్వరరావు గారి ఇల్లు.
డిహెచ్ఆర్ విలువ రూ.6,00,000/-
జెడిఆర్ విలువ: ఇవ్వలేదు
కోర్టు అమీనా విలువ రూ.6,00,000/-
(కోర్టు వారి అనుమతితో)

రామచంద్రపురం
ది.01-08-2025
కె.వి. సత్యవాణి
అడ్వకేట్, రామచంద్రపురం
సెల్:9392756767